# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 105 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, బుధవారం - 24 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## నీట్ పరీక్ష మళ్లీ జరపాల్సిన అవసరం లేదు..



- నీట్ పరీక్షలో నిర్వహణ లోపాలు ఉన్నాయి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- దీని వల్ల 155 మంది అభ్యర్థులు లాభపడ్డారని తెలిపారు.
- రీ-ఎగ్జామ్ జరపకపోతే, నీట్‌కి ఉన్న పవిత్రత దెబ్బతింటుందనే అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు ఏకీభవించలేదు.

జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష - నీట్ పరీక్షలో

## బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు

- నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు చేశారు.
- బడ్జెట్‌లో ఏపీకి మరికొన్ని అదనపు ప్రయోజనాలు కూడా కలగనున్నాయి.
- కేంద్ర పన్నుల వాటా నుంచి రాష్ట్రానికి వచ్చే వాటాలోనూ భారీగా పెరుగుదల
- రాష్ట్ర రాజధాని అమరావతికి ఈ ఏడాది రూ. 15 వేల కోట్ల కేటాయించడంతో పాటు.




2024: కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలే కాకుండా.. ఇతర ప్రయోజనాలను కూడా ఏపీకి కల్పించారు. అవును, కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మరికొన్ని అదనపు ప్రయోజనాలు కూడా కలగనున్నాయి. మరి ఆ ప్రయోజనాలేంటో ఓసారి చూద్దాం..

ఏపీకి ఇతర ప్రయోజనాలు..

విదేశీ సంస్థల సాయంతో అమలయ్యే పలు ప్రాజెక్టులు కింద ఏపీకి నిధులు అందించనున్నారు. నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ ద్వారా వివిధ ప్రాజెక్టుల కింద ఏపీకి సాయం అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మండల్ కనెక్టివిటీ అండ్ రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అండ్ లైవ్లీహుడ్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రోడ్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్, ఏపీ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ అండ్ అగ్రికల్చరల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రాజెక్ట్ లకు విదేశీ సంస్థల నుంచి సాయం అందనుంది.

భారీగా పెరిగిన పన్నుల వాటా..

ఇదిలాఉంటే.. కేంద్ర పన్నుల వాటా నుంచి రాష్ట్రానికి వచ్చే వాటాలోనూ భారీగా పెరుగుదల ఉంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి కేంద్రం పన్నుల్లో ఏపీ పన్నుల వాటా రూ. 50,474 కోట్లు రానుంది. ఇదే సమయంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కి రూ. 620 కోట్లు కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. సింగరేణి సంస్థకు రూ. 1,600 కోట్లు కేటాయించింది. ఇక కీలకమైన పథకాల కింద

## శ్రీశైలంలో భారీగా తెలంగాణ మద్యం పట్టివేత..



- తెలంగాణ నుంచి శ్రీశైలానికి ఆర్టీసీ బస్సులు భారీగా మద్యం
- 248 తెలంగాణ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.
- శ్రీశైలం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు కథనం

## పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారుగా!..

## బడ్జెట్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్!




- కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి..
- "ఇది వివక్ష కాదు.. కక్ష పూరితంగా వ్యవహరించారు.
- మూడోసారి ప్రధాని అయ్యాక, తెలంగాణకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో పొందుపర్చాలని కోరాను"
- తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కేంద్రం ఇష్టపడట్లేదు.
- గత ప్రభుత్వం వల్ల జరిగిన నష్టాన్ని సవరించి, అవసరమైన నిధులు ఇవ్వాలని కోరాం.
- ఆంధ్రప్రదేశ్‌కి నిధులు ఇచ్చినప్పుడు, తెలంగాణకు ఇవ్వాలి కదా.

కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన ఏమన్నారంటే.. "ఇది వివక్ష కాదు.. కక్ష పూరితంగా వ్యవహరించారు. మా మంత్రులు 18 సార్లు ఢిల్లీకి వెళ్లి, ప్రధాని, హోంమంత్రి ఇతర మంత్రుల్ని కలిసి రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హక్కులు, పదేళ్లలో గత ప్రభుత్వం వల్ల జరిగిన నష్టాన్ని సవరించి, అవసరమైన నిధులు ఇవ్వాలని కోరాం. నేను స్వయంగా ప్రధానిని మూడుసార్లు కలిశాను. ప్రధానిని పెద్దన్నగా భావిస్తున్నామని ఆదిలాబాద్ సభలో చెప్పాను. మూడోసారి ప్రధాని అయ్యాక, తెలంగాణకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో పొందుపర్చాలని కోరాను" అని అన్నారు. "ఇవాళ బడ్జెట్ సారాంశం చూస్తే, తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు.

## బడ్జెట్‌లో తెలంగాణ పదాన్ని తొలగించారు..




వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తాను స్వయంగా ప్రధానిని మూడుసార్లు కలిసి తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరానన్నారు. వివక్ష లేని, వివాదాలు లేని సత్సంబంధాలు ఉండాలని, అభివృద్ధికి సహకరించాలని కోరామని తెలిపారు. రాష్ట్రానికి వచ్చినప్పుడు అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని ప్రధానికి చెప్పామని.. వివక్షను తొలగించి నిధులు కేటాయించాలని కోరామని గుర్తు చేశారు. మొత్తం బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని తొలగించారని ఆరోపించారు. తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడడం లేదని.. వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదన్నారు.

## యువత, రైతులకు ప్రాధాన్యత..


- భారతీయులందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.
- యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు
- ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై భారతదేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారంటూ నిర్మలా సీతారామన్

### కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా....




## కేంద్ర బడ్జెట్‌లో పర్యాటక రంగానికి పెద్దపీట



దేశంలోని ప్రాచీన పుణ్యక్షేత్రాలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

కారిడార్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతాం.

## డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఆగస్టు 5కి వాయిదా



కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలుపై నిరాశ తప్పలేదు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత బెయిల్ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలుపై నిరాశ తప్పలేదు.

## ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి



- గత ఎన్నికల్లో కూటమిని అద్భుత మెజార్టీతో ప్రజలు గెలిపించారని చెప్పారు.
- రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు.
- తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు.
- రాష్ట్రానికి మాజీ సీఎం జగన్ రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు.

## కేంద్ర బడ్జెట్ అమరావతికి రూ. 15 వేల కోట్లు:



కేంద్ర బడ్జెట్ లో ఏపీకి పెద్దపీట

కేంద్ర బడ్జెట్ 2024-25 ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశ పెట్టారు. వరుసగా ఏడుసార్లు బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు నిర్మలా సీతారామన్. రూ. 48.21 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. మొత్తం ఆదాయం రూ. 32.07 లక్షల కోట్లుగా ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. ద్రవ్యలోటు 4.3 శాతంగా ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం రూ. 15 వేల కోట్లు కేటాయించారు. అమరావతి కోసం భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.




ఢిల్లీ: లోక్ సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ బీజేపీ అగ్రనేతలు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, పేద, మధ్య తరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. 4.1కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రిగా భూపతిరాజు శ్రీనివాస వర్మ సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితిస్థాపకత, పట్టణాభివృద్ధి, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పిచడంపై అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఆనందం వ్యక్తం చేశారు.

## బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు

(మొదటి పేజి తరువాయి..)

ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని నిధులు అందనున్నాయి. బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న అంశాలివే.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంలో ఏపీకి కేటాయింపుల వివరాలను కూడా తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా నిర్మించడం, రాష్ట్ర రాజధాని అమరావతికి ఈ ఏడాది రూ. 15 వేల కోట్ల కేటాయించడంతో పాటు.. ఈ సాయాన్ని ప్రతి ఏటా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. విశాఖ-చెన్నై-ఓర్వకల్లు-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు నిధులు కేటాయిస్తామన్నారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి మరింత సాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటునందిస్తామని ప్రకటించారు.

## ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి

(మొదటి పేజి తరువాయి..)

అమరావతి: ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ 2047తో ప్రపంచంలోనే తొలి రెండు స్థానాల్లో ఇండియా నిలుస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అద్భుత మెజార్టీతో ప్రజలు గెలిపించారని చెప్పారు. ఎన్నికల ఫలితాలు ప్రజా చైతన్యానికి నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు.ఏపీ అసెంబ్లీలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి చంద్రబాబు ధన్యవాద తీర్మానం చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఏపీ ఏర్పాటు చేశారని అన్నారు. ఐదేళ్లు మూడు రాజధానుల పేరుతో వైసీపీ నెట్టుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్రానికి మాజీ సీఎం జగన్ రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లైనా రాజధాని లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు జాతి అంటే గతంలో మద్రాస్ అనేవారని, తెలుగు జాతి గౌరవాన్ని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పెంచారని కొనియాడారు. తెలుగు వారంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో పర్యాటక రంగానికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి..)

ఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పర్యాటం భారత నాగరికతలో భాగమన్న ఆమె.. దేశంలోని ప్రాచీన పుణ్యక్షేత్రాలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తద్వారా ఉద్యోగ కల్పన కూడా జరుగుతుందన్నారు. పెట్టుబడులు కూడా విరివిగా వస్తాయని, ఇతర రంగాలు కూడా ఆర్థిక పరిపుష్టత సాధించేందుకు పర్యాటకం దోహదం చేస్తుందని చెప్పారు. బిహార్‌లోని గయలో విష్ణుపాద్ టెంపుల్ కారిడార్, బోధ్ గయలోని మహాబోధి టెంపుల్ కారిడార్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతాం. ఫాల్గు నది పక్కన ఉండే విష్ణుపాద్ హిందువుల పురాతన దేవాలయం. కాగా, మహాబోధి దేవాలయం యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ కట్టడం. హిందువులు, బౌద్ధులు, జైనుల మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బిహార్‌లోని రాజ్‌గిర్‌ను అభివృద్ధి చేస్తాం. ఇక్కడి జైన్ టెంపుల్ కాంప్లెక్స్‌లో 20వ తీర్థంకరుని మునిసొరత్ దేవాలయం ఉంది. సప్తర్షులకు గుర్తుగా చెబుతున్న బ్రహ్మకుండ్ కూడా ఇక్కడే ఉంది. ప్రపంచ ప్రఖ్యాత నలందా ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధులై ఉన్నాం. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన నలందా ప్రాచీన విశ్వవిద్యాలయం ఇక్కడే ఉంది. దేవాలయాలకు, హస్తకళలకు, వన్యప్రాణుల అభయారణ్యాలకు, సహజ ప్రకృతి సౌందర్యానికి ఒడిశా నెలవు. అక్కడి బీచ్‌ల అందాలను వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి ఎంతో మంది వస్తుంటారు. ఆయా ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది. తూర్పు రాష్ట్రాలైన బిహార్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అభివృద్ధికి 'పూర్వోదయ' ప్లాన్‌ను అనుసరించబోతున్నాం. మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు ఆయా రాష్ట్రాలను ఇంజిన్‌గా తయారు చేస్తాం. అమృత్‌సర్- కోల్‌కతా పారిశ్రామిక కారిడార్‌ను 'గయ' కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. తద్వారా మన ప్రాచీన సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన కేంద్రాలను ఆధునిక ఆర్థికవ్యవస్థ భవిష్యత్ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ఓ నమూనాగా ఉంటుంది. కేంద్రంగా 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో కేంద్ర మంత్రి పర్యాటక రంగానికి ఊతమిచ్చే ప్రకటనలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. జులై 21 నుంచి 31 వరకు జరిగే ఈ సమావేశాలను ఆదివారం ప్రధాని మోదీ ప్రారంభించారు.

## నీట్ పరీక్ష మళ్లీ జరపాల్సిన అవసరం లేదు..

(మొదటి పేజి తరువాయి..)

నిర్వహణ లోపాలు ఉన్నాయి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నీట్ నిర్వహణపై సుప్రీంకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. దీనిపై తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్.. పరీక్ష నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలున్నాయి అని అన్నారు. దీని వల్ల 155 మంది అభ్యర్థులు లాభపడ్డారని తెలిపారు. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించడమే సరైన పరిష్కారమని పిటిషనర్లు అభిప్రాయపడ్డారన్న సుప్రీంకోర్టు.. ఐతే.. మళ్లీ పరీక్ష జరపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. అలా చేస్తే.. 24లక్షల మంది విద్యార్థులు ఇబ్బంది పడతారని జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. రీ-ఎగ్జామ్ జరపకపోతే, నీట్‌కి ఉన్న పవిత్రత దెబ్బతింటుందనే అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు ఏకీభవించలేదు. ఈ తీర్పుపై అభ్యంతరాలను ఆగస్టు 21న వింటామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణలో లోపాలపై దేశవ్యాప్తంగా దుమారం రేగింది. పరీక్ష నిర్వహణలో అక్రమాలపై ప్రతిపక్షాలు కేంద్రాన్ని టార్గెట్ చేశాయి. ఐతే.. నీట్ పరీక్ష మళ్లీ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు చెప్పడంతో.. ప్రస్తుతానికి కేంద్రం ఊపిరి పీల్చుకున్నట్లే. ఐతే.. ఆగస్టు 21న అభ్యంతరాలను బట్టీ, సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

## శ్రీశైలంలో భారీగా తెలంగాణ మద్యం పట్టివేత..

(మొదటి పేజి తరువాయి..)

శ్రీశైలం : తెలంగాణ నుంచి శ్రీశైలానికి ఆర్టీసీ బస్సులు భారీగా మద్యం తరలించిన ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 248 తెలంగాణ క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. శ్రీశైలం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు కథనం ప్రకారం మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం గ్రామానికి చెందిన రాత్లావత్ బుజ్జిబాయి, మహబూబ్‌నగర్ జిల్లా ఐనోల్ మండలం కొర్రతాండకు చెందిన కేతావత్ శాంతి అనే ఇద్దరు మహిళలు టీఎస్‌ఆర్టీసీ బస్సులో శ్రీశైలంకు మద్యం తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద నుంచి తెలంగాణకు చెందిన 248 క్వార్టర్ బాటిళ్లలు లభ్యం అయ్యాయని ఆయన వివరించారు. ఇద్దరు మహిళలను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఆగస్టు 5కి వాయిదా

(మొదటి పేజి తరువాయి..)

రోస్ అవెన్యూ కోర్టు ఈ కేసును ఆగస్టు 5కి వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత బెయిల్ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. 60 రోజుల గడువులోగా పూర్తి ఛార్జిషీటు దాఖలు చేయడంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విఫలమైందని వాదిస్తూ కవిత తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఏప్రిల్ 11, 2024న కవితను సీబీఐ అక్రమంగా అరెస్టు చేసిందని వారు ఆరోపించారు. జూన్ 7న సీబీఐ అసంపూర్తిగా ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని, తమ చార్జ్ షీట్‌లో తప్పులు ఉన్నాయని కవిత తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. సిఆర్‌పిసి 167(2) ప్రకారం డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు కవితకు ఉందని న్యాయవాదులు న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు. ఏడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో 60 రోజుల వరకు మాత్రమే కస్టడీకి అవకాశం ఉంది. కవిత గత 86 ??రోజులుగా కస్టడీలో ఉన్నారు. ఢిల్లీ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన జూలై 6 నాటికి కస్టడీ పూర్తయింది.

## కేంద్ర బడ్జెట్ అమరావతికి రూ. 15 వేల కోట్లు:

(మొదటి పేజి తరువాయి..)

నీట్ యూజీ-2024 పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. నీట్ ప్రశ్నా పత్రం లీకైనందున ఈ పరీక్షను మళ్లీ నిర్వహించాలని దాఖలైన పిటిషన్లపై జూలై 23న ఉన్నత న్యాయస్థానం తీర్పును వెల్లడించింది. పేపర్ లీక్ తో పరిమిత సంఖ్యలో విద్యార్థులు లబ్ధిపొందారని కోర్టు అభిప్రాయపడింది. ఈ కారణంగా మళ్లీ పరీక్ష నిర్వహిస్తే 24 లక్షల మంది విద్యార్థులు ఇబ్బంది పడతారని ఉన్నత న్యాయస్థానం తెలిపింది.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం: రేవంత్ రెడ్డి

కేంద్ర బడ్జెట్ 2024-25 లో తెలంగాణకు మొండిచేయి చూపారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన కోరారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ మంత్రివర్గం నుంచి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు. కుర్చీని కాపాడుకొనే బడ్జెట్ గా ఆయన సెటైర్లు వేశారు. ఏపీ పునర్విభజన చట్టమంటే ఏపీ ఒక్కటే కాదు... తెలంగాణ కూడా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏపీ, బీహార్ కోసమే బడ్జెట్ పెట్టినట్టుగా ఉందన్నారు.

### కమలా హారిస్ కు పెరుగుతున్న మద్దతు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పార్టీలో నాయకుల్లో సగానికి ఎక్కువ మంది తనకు మద్దతిస్తున్నరని కమలా హారిస్ చెప్పారు. అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకున్నారు. కమలా హారిస్ కు తన మద్దతును ప్రకటించారు. బైడెన్ ప్రచార బృందంతో కమలా హారిస్ భేటీ అయ్యారు. తనకు మద్దతివ్వాలని ఆమె కోరారు.

### స్మితా సభర్వాల్ వ్యాఖ్యలపై సీతక్క ఆగ్రహం

దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు దివ్యాంగులను కించపర్చేలా ఉన్నాయన్నారు. స్మితా సభర్వాల్ తన ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని మంత్రి సూచించారు. వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుందన్నారు. ఆలిండియా సర్వీస్ ఉద్యోగులకు దివ్యాంగుల కోటా అవసరమా అని ఆమె ప్రశ్నించారు.

# యువత, రైతులకు ప్రాధాన్యత..



(మొదటి పేజి తరువాయి..)

తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కొనసాగిస్తూ.. భారతీయులందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రపంచ ఆర్థిక స్థితిగతులను పరిశీలించినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ఊహించినదానికంటే మెరుగ్గా ఉందన్నారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు కల్పించే అంశాలు లేనప్పటికి.. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లుగా చెప్పుకోవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యతలు..

ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు. 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడంతో.. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ.. ఉన్నత చదువుల కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీలను బడ్జెట్‌లో ప్రకటించారు. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితిస్థాపకత, ఉపాధి, నైపుణ్యం, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారు. కొత్త శ్లాబులు ఇలా.. సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను రూ.12- 15 లక్షల 20 శాతం పన్ను రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను బడ్జెట్‌లో కీలక అంశాలు.. మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా నిధుల కేటాయింపు పారిశ్రామలలో పనిచేసే కార్మికుల కోసం రెంటల్ సిస్టమ్‌లో డార్మిటరీ వసతి సౌకర్యం ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకారం జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్యాకేజీ బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లు కేటాయింపు పీపీపీ పద్ధతిలో బీహార్ అభివృద్ధికి ఆర్థిక సహాయం బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు 5 రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం ఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖలు ఏర్పాటు బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు దేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానం గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయింపు ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు నేరుగా ఇ-వోచర్లను అందజేయడం ద్వారా మొత్తం రుణంపైమూడు శాతం వడ్డీ రాయితీ. అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం రూ.26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు ఈపీఎఫ్ఓలో రిజిస్టర్ చేసుకున్న లక్ష కంటే తక్కువ జీతం ఉన్న మొదటి సారి ఉద్యోగులకు 3 వాయిదాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద ఒక నెల జీతంలో రూ. 15,000 వరకు ఇవ్వనున్నట్లు ప్రకటన రొయ్యల పెంపకం, మార్కెటింగ్ కోసం ఆర్థిక సహాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాలు వేగవంతంపై ప్రత్యేక దృష్టి

# పెద్దన్న అంటే.. అడ్డంగా ముంచేశారుగా!..

(మొదటి పేజి తరువాయి..)

తెలంగాణ అనే పదాన్ని పలకడానికి కేంద్రం ఇష్టపడట్లేదు. తెలంగాణ ఆవిర్భావాన్నే ఆయన తప్పుపట్టారు. ఆయన మనసులో మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్షతో ఉన్నారు. ఇప్పుడు ఆయన కక్ష పూరితంగా వ్యవహరించారని మా ప్రభుత్వం భావిస్తోంది. విభజన చట్టం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కి నిధులు ఇచ్చినప్పుడు, తెలంగాణకు ఇవ్వాలి కదా. స్వయంగా ప్రధానిని కలిసి నమో గంగా, సబర్మతి రివర్ ఫ్రంట్ లాగా.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫండ్ కోసం నిధులు అడిగాం. ఈ దేశం 5 ట్రిలియన్ ఎకానమీ అవ్వాలంటే.. హైదరాబాద్‌కి మెట్రోని విస్తరించాల్సిన అవసరం ఉంది. తద్వారా విదేశాల నుంచి పెట్టుబడులు రాగలవు. నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది. కానీ దేనికీ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. యూపీఏ ప్రభుత్వం ఇదివరకు కారిడార్ ఇస్తే, దాన్ని అమలు చెయ్యలేదు. దాని ప్రస్తావన లేదు." అని రేవంత్ రెడ్డి అన్నారు. "వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం అనుకుంటున్నట్లుంది. ఇది కుర్చీ బచావో బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదు. తన కుర్చీని కాపాడుకునేందుకే ఈ బడ్జెట్ అన్నట్లుంది. ఇంతటి వివక్ష, ఇంతటి కక్ష ఎప్పుడూ లేదు. తెలంగాణ రాష్ట్రం, ప్రజలు, 8 ఎంపీ సీట్లు, 35 శాతం ఓట్లను బీజేపీకి ఇచ్చారు. తెలంగాణ ప్రజల నిర్ణయం వల్ల ప్రధాని మోదీ ఆ సీటులో కూర్చున్నారు. కృతజ్ఞత చూపించాల్సిన మోదీ... కక్షపూరితంగా వ్యవహరించారు. తెలంగాణ ఆత్మగౌరవం పట్ల కేంద్రానికి పట్టింపు లేనట్లుగా కేంద్ర వ్యవహరించింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పి, మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి." అని అన్నారు. "తెలంగాణకు ఎందుకు ఇవ్వరు? పోలవరంకి ఇచ్చేవారు, పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు ఇవ్వరు? అమరావతికి ఇచ్చేటప్పుడు, హైదరాబాద్ మెట్రో, మూసీకి ఎందుకు ఇవ్వరు? వరంగల్‌లో ఎయిర్ పోర్టుకు ఎందుకు ఇవ్వరు? పెద్దన్నగా భావిస్తుంటే, దుర్మార్గంగా భావిస్తున్నారు. క్విడ్ ప్రోకో కింద నిధులు విడుదల చేస్తున్నట్లు ఈ బడ్జెట్ ఉంది. ప్రధానమంత్రి లాలూచీలో తెలంగాణ ప్రజల హక్కులను కాలరాశారు. ప్రజలు సహించరు. మా నిరసన తెలుపుతాం. బడ్జెట్ సమావేశంలో నిరసన తెలుపుతాం. మిగతా ఎంపీలను సమన్వయం చేసుకొని, తెలంగాణ హక్కుల కోసం పోరాడుతాం. అది ఏపీ విభజన చట్టం మాత్రమే కాదు, తెలంగాణ విభజన చట్టం కూడా. తెలంగాణ ప్రజలకు బీజేపీ సమాధానం చెప్పాలి. మేము ఫ్రెండ్లీగా ఉండాలని ప్రయత్నిస్తుంటే, కేంద్రం ఇలా చేసింది. బడ్జెట్‌ని సవరించి, తెలంగాణకు అవసరమైన నిధులు



ఇవ్వాలి. మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలి. ఫార్మా విలేజ్‌లకు నిధులు ఇవ్వాలి. మూసీ రివర్ ఫ్రంట్ కోసం నిధులను సవరించిన బడ్జెట్‌లో ఇవ్వాలి. కక్షలు, వివక్షలు పక్కనపెట్టి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. లేదంటే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లే. కిషన్ రెడ్డి గారు ఉపన్యాసాలు ఇవ్వడం కాదు.. తెలంగాణకు నిధులు ఏం తెచ్చారో చెప్పాలి" అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "రేపు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు పూర్తైన వెంటనే, మంత్రి శ్రీధర్ బాబు.. ఈ కక్ష పూరిత వ్యవహారాన్ని ఖండిస్తూ, తెలంగాణలో తీర్మానం చేసి, ప్రధానికి తెలిపే చర్యలన్నీ తీసుకోవాలని సూచిస్తున్నా. ఈ వివక్ష మంచిది కాదు. ఈ వివక్షే తట్టుకోలేక 2023లో రాష్ట్ర ప్రజలు తీర్పుగా ఇచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితిని మాకు కల్పించవద్దు. బీజేపీ 8 మంది ఎంపీలు, 1 ఎంఐఎం ఎంపీ కలిసి.. మొత్తం తెలంగాణలో 17 మంది ఎంపీలూ, పార్లమెంట్‌లో నిరసన తెలపాలి. రాష్ట్ర హక్కుల కోసం కలిసి కట్టుగా పోరాడాలి. కేంద్రం తీరును కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. తప్పనిసరిగా నిరసన కార్యక్రమం తెలుపుతాం." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఏపీ బీజేపీ అగ్రనేతలు

(మొదటి పేజి తరువాయి..)

ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చేలా బడ్జెట్..

ఈసారి బడ్జెట్‌లో ఏపీ ప్రత్యేక శ్రద్ధ చూపడంపై ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.."ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. రానున్న రోజుల్లో ఏపీకి పెద్దఎత్తున్న నిధులు కేటాయిస్తామని కేంద్రం చెప్పింది. ఎన్నికల్లో కూటమిగా టీడీపీ, బీజేపీ, జనసేనా పోటీ చేసింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. దేశ ఆర్థిక ప్రగతిని ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ ఉంది. కేంద్ర మంత్రి సీతారామన్ జనరంజక బడ్జెట్ ప్రవేశ పెట్టారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన, గృహ నిర్మాణం, మహిళా సంరక్షణ కోసం నిధులు కేటాయించారు. ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చేలా బడ్జెట్ ప్రకటించారు. భవిష్యత్తులో ఏపీ అభివృద్ధికి కేంద్రం నిధుల కేటాయింపు కొనసాగుతుంది" అని చెప్పారు.

ఏపీ రాజధాని బాధ్యత మోడీ ప్రభుత్వం తీసుకుంది..

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. ఎన్డీఏ విధానాలు దేశ ప్రజలు మెచ్చి మూడోసారి ప్రధాని మోడీకి అధికారం ఇచ్చారు. ఈసారి బడ్జెట్‌లో నాలుగు ప్రధాన రంగాలపై దృష్టి కేంద్రీకరించారు. పేదలు, యువత, మహిళలు, రైతులకు పెద్దపీట వేశారు. వైసీపీ నేతలు మూడు రాజధానులు అని చెప్పి అమరావతిని నిర్వీర్యం చేశారు. కానీ కేంద్ర బడ్జెట్‌లో అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు కేటాయించారు. ఇతర సంస్థల నుంచి వనరులను తీసుకొచ్చేలా కేంద్రం గ్యారంటీ ఇస్తామని చెప్పింది. ఏపీ రాజధాని బాధ్యతను మోడీ ప్రభుత్వం తీసుకుందని స్పష్టంగా తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కట్టుబడి ఉంది. ఏ రాష్ట్రం ఆర్థికంగా ముందుకెళ్లాలన్నా మౌలిక వసతులు కీలకం. గడచిన ఐదేళ్లుగా రోడ్లను ఎలా విస్మరించారో అందరికీ తెలుసు. కానీ ఇప్పుడు మౌలిక వసతుల కల్పన, పునర్నిర్మాణంపై ఫోకస్ పెట్టాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్‌కు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని బడ్జెట్‌లో చెప్పాం. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌కు కూడా కేంద్రం పూర్తి సహాయం అందిస్తామని చెప్పింది. దీని ద్వారా రాయలసీమ అభివృద్ధి వేగవంతం కానుంది. పూర్వోదయ పేరుతో తూర్పు రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టామని" చెప్పుకొచ్చారు. పోలవరం కుడి, ఎడమ కాలువల విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తెలిపారు. అమరావతికి రూ.15వేల కోట్లు అనేవి రుణం కాదని అవి గ్రాంట్ కింద ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ నగదుకు కేంద్రం బాధ్యత తీసుకుంటుందని ఎంపీ చెప్పారు. అదనంగా ఇతర సంస్థల నుంచి నిధులను కేంద్రం సమకూరుస్తుందని సీఎం రమేశ్ వెల్లడించారు. అమరావతికి 6నెలలకి కేంద్ర బడ్జెట్‌లో రూ.15వేల కోట్లు కేటాయించారని, వచ్చే సంవత్సరం కూడా సహకారం అందిస్తామని కేంద్రం చెప్పిందన్నారు. పారిశ్రామిక కారిడార్ల ఒక్కో దాని కింద రూ.25వేల కోట్ల పెట్టుబడులు, మౌలిక వసతులు రాష్ట్రానికి వస్తాయని ఎంపీ వెల్లడించారు. ఉత్తరాంధ్రకు సైతం రకరకాల ఇండస్ట్రియల్స్ వస్తాయన్నారు. చోడవరంలో 5వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొస్తామని చెప్పారు. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ఏపీ ప్రజల తరఫున ధన్యవాదాలు చెప్పామని" తెలిపారు.




# బడ్జెట్‌లో తెలంగాణ పదాన్ని తొలగించారు..

(మొదటి పేజి తరువాయి..)



పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఏపీకి కేంద్రం నిధులు కేటాయించిందని.. మరి పునర్విభజనచట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఎందుకు కేటాయించలేదు? అని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి, రీజనల్ రింగ్ రోడ్డుకు.. ఏ విషయంలోనూ తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించలేదన్నారు. ఐటీఐఆర్ గురించి ప్రస్తావించలేదని.. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారన్నారు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని భావిస్తున్నారన్నారు. ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.. ఇది కుర్చీ బచావో బడ్జెట్ అని విమర్శించారు. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని.. ఇంతటి వివక్ష, కక్షపూరిత వైఖరి ఎప్పుడూ చూడలేదన్నారు. బీజేపీకి తెలంగాణ నుంచి ఓట్లు సీట్లు మాత్రమే కావాలని.. కానీ అభివృద్ధి పట్టదా? అంటూ ప్రశ్నించారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డి, బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర వైఖరికి నిరసనగా కేంద్ర మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి రాజీనామా చేసి బయటకు రావాలన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వం అని కేంద్రం చెప్పినా కిషన్ రెడ్డి ఎందుకు మంత్రివర్గంలో కొనసాగాలి? అంటూ ప్రశ్నించారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే%ౌ% ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేవలం క్విడ్ ప్రో కో విధానంలో కుర్చీ కాపాడుకునేందుకే ప్రధాని బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో కాంగ్రెస్ నిరసన తెలుపుతుందన్నారు. విభజన చట్టం కేవలం ఏపీకి మాత్రమే కాదు.. తెలంగాణకు వర్తిస్తుందన్నారు. బడ్జెట్‌ను సవరించి బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు ప్రాజెక్టు, మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినట్లేనన్నారు. కిషన్ రెడ్డి మౌనం.. బానిస మనస్తత్వంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. మంత్రి పదవి కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టొద్దన్నారు. పోలవరానికి నిధులు ఇచ్చినప్పుడు.. తెలంగాణలో పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు నిధులు ఇవ్వరో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పార్లమెంట్‌లో నిరసనకు బీజేపీ ఎంపీలూ కలిసి రావాలన్నారు. తెలంగాణపై మోదీ కక్షపూరిత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని.. ఇది ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఐఏఎస్ ఆఫీసర్ స్మిత సబర్వాల్, దివ్యాంగుల పట్ల అసభ్యంగా మాట్లాడిన వాక్యాలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలి

### ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ



హసన్ పర్తి మండలం జూలై 23 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమెపై చర్యలు తీసుకుని విధుల నుండి సస్పెండ్ చేయాలి,ఒక ఉన్నతమైన బాధ్యతగల ఆఫీసర్ గా ఉండి,దివ్యాంగులపై ఇబ్బందికర మాటలు మాట్లాడడం ఆమె సంస్కారానికి నిదర్శనం, దివ్యాంగులుగా ఉన్నవారు, అనేకమంది మేధావులు ఉన్నారు.చాలా ఉన్నతమైన విద్యను అభ్యసించి, ఉన్నతమైన స్థాయిలో ఉన్నవారు ఉన్నారు, అంగవైకల్యానికి జ్ఞానానికి సంబంధం లేదు,ఎదుటివారి జ్ఞానాన్ని తక్కువ అంచనా వేయడం సరికాదని చెప్పి ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే ఆమె క్షమాపణలు చెప్పని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధపడతామని దళిత సంఘ నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,తదితరులు పాల్గొన్నారు

## పంట కాలువను కబ్జా చేసి, అక్రమంగా లే అవుట్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం.




కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జూలై 23 జనం రిపోర్టర్ : జగ్గంపేట మండలం రామవరం గ్రామం హైవే రోడ్డు పక్కన ఉన్న లే అవుట్ వేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది. ప్రధానంగా ఈ లేఔట్ లో పంగిడి చెరువు నుంచి ఊర చెరువులోకి నీరు వెళ్లే కాలువ ఉందని, ఈ లేఔట్ వల్ల ఆ కాలువ కనుమరుగైపోయిందని తెలియజేశారు. వర్షాకాలంలో పంగిడి చెరువు నిండిపోతే కాలువ లేక నీరు వెళ్లే మార్గం లేక నీరు ఊరు మీద పడిపోతుంది. ఈ కాలువ ద్వారా వచ్చే నీరు వల్ల వేలాది ఎకరాలు పంట పండుతుంది. అలాగే లే అవుట్ ప్రక్కన పుష్కర కాలువ స్థలం కూడా కబ్జా చేసి అందులో ప్రహరీ గోడ నిర్మించి,వాటర్ ట్యాంక్ నిర్మించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమ లేఔట్ లో అమ్మకాలు నిలిపివేసి, లే అవుట్ ని సర్వే చేసి, పంట కాలువలో , పుష్కర కాలువ గట్టులో ఉన్న లేఔట్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం . ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి సతీష్ తెలిపారు ..

## సింగరంపాలెంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు



కాకినాడ జిల్లా, గండేపల్లి మండలంజూలై 23 జనం రిపోర్టర్ : గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు సింగరంపాలెం గ్రామంలో అధిక వర్షాల వలన అతాకుతులం అయిన హరిజనవాడని, ఎలిమెంటరీ స్కూల్ సచివాలయానికి వెళ్లి హరిజనవాడను సందర్శించి, తుఫాన్ కారణంగా నష్టపోయిన వారిని కలిసి మనోధర్యాన్నిస్తూ ఇల్లు కూల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించి మేమున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నీరు నిలిచిపోవడం వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరంపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు అక్కిన నాగేశ్వరరావు, అక్కిన సుదర్శన్ రావు, బోళ్ళ సతీష్, బుద్ధరాజు శివశంకర వర్మ, కుక్కల రమేష్, కుక్కల సురేష్, కుక్కల మహాలక్ష్మి, రాంది మన్నెష్, రాంది అప్పన్న, టెంకా నాగరాజు, మర్రి అబ్బులు,సచివాలయం సెక్రటరీ, సిబ్బంది, వీఆర్వో,ఎనర్జీఏస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పై తుమ్మలపల్లి రమేష్ హర్షం



కాకినాడ జిల్లా, జగ్గంపేట,జూలై 23 జనం రిపోర్టర్ : కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన బడ్జెట్ పట్ల జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ 5 కోట్ల మంది ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ అని,కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలకు విశ్వాసం పెరిగిందని, ఆంధ్రప్రదేశ్ కి భారీగా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇది పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు ఉమ్మడి విజయంగా రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారన్నారు. రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం ఆనందదాయకం, ఈ బడ్జెట్ తో రాజధాని అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు.ముందు ముందు కూడా కూటమి ప్రభుత్వం కేంద్రం నుంచి భారీగా నిధులు రాబడుతుందని , ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ప్రభుత్వం తీసుకుందని రమేష్ అన్నారు. గత ప్రభుత్వంపై తుమ్మలపల్లి రమేష్ ఫైర్ అయ్యారు, రాజధాని రైతులు అమరావతికి భూమిలిస్తే జగన్ స్మశానం చేశాడని, గత ప్రభుత్వం కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి తీసుకు రాకపోగా మూడు రాజధానులు అని కాలయాపన చేసింది అని రమేష్ దుయ్యబట్టారు.

## భవిష్యత్‌లో ఈవీ ఇండస్ట్రీలో మిలియన్ ఉద్యోగాలు.

### ఎన్ఐటీ ఏపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీ.సందీప్.




పొన్నూరు జూలై 23 జనం రిపోర్టర్ : భవిష్యత్‌లో ఈవీ (ఎలక్ట్రిక్ వెహికల్) ఇండస్ట్రీలో మిలియన్ ఉద్యోగాలు క్రియేట్ చేయబడుతాయని ఎన్ఐటీ ఏపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీ.సందీప్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏఐసీటీఈ వాణి ( వైబ్రంట్ అడ్వోకసీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ నర్చరింగ్ ఆఫ్ ఇండియన్ ల్యాంగ్వేజెస్) ఆర్థిక సహకారంతో "విద్యుదీకరణ చలనశీలత: ఎలక్ట్రిక్ వాహనాలతో భవిష్యత్‌ను రూపొందించడం" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటీ ఏపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీ.సందీప్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్‌దేనని పేర్కొన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ మరియు ఎలక్ట్రిక్ వెహికల్స్ రంగాలలో విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ డిజైనింగ్‌ను ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ విభాగాలు కలిసి పని చేయాలన్నారు. ఇప్పటికే సెంట్రల్ గవర్నమెంట్ ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను కొనే వారికి రాయతీలు ఇవ్వడం ద్వారా ప్రోత్సహిస్తుందన్నారు.





ప్రస్తుతం ఇండస్ట్రీలకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌లలో వినియోగించే టెక్నాలజీలపైన అనుభవం కలిగిన వారు తక్కువగా ఉండటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధించినట్లైతే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలియజేసారు. విదార్యులు కేవలం ఉద్యోగాలకే పరిమితం అవ్వకుండా స్టార్టప్స్‌ను మొదలుపెట్టి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా కూడా ఎదగాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ బ్యాటరీ యొక్క పనితనం మరియు స్టోరేజ్ గురించి విద్యార్థులకు వివరించారు. బ్యాటరీ నుంచి వచ్చేటువంటి వ్యర్థాలను విసర్జించడం ఒక సవాల్ అని తెలిపారు. భవిష్యత్తులో హైడ్రోజన్‌తో పనిచేసే వాహనాలు వినియోగంలోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ పొల్యూషన్ ఫ్రీ మరియు నాయిస్ లెస్ అయినప్పటికి డిజైనింగ్ అండ్ లైఫ్ అఫ్ బ్యాటరీ మరియు లైట్ వెయిట్ మెటీరియల్స్‌ను ఎంచుకోవటం వంటి అంశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. రాబోవు 50 సంవత్సరాలలో విద్యుత్ వాహనాలకు సంబంధించి మరింత సాంకేతికత అందుబాటులోకి వస్తుందని తెలియచేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, వివిధ విభాగాధిపతులు, రీసెర్చ్ స్కాలర్స్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగంపేట పోలీస్ స్టేషన్ లో రికార్డులు తనిఖీ చేసిన డిఎస్పి లతాకుమారి..



కాకినాడ జిల్లా, జగ్గంపేట,జూలై 23 జనం రిపోర్టర్ : జగంపేట పోలీస్ స్టేషన్ను పెద్దాపురం డిఎస్పీ లతాకుమారి సందర్శించారు. అనంతరం స్టేషన్ లోనే రికార్డులను పరిశీలించారు. జగంపేట సిఐ ఎస్ .లక్ష్మణ్ రావు ,ఎస్సై, సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## లాస్య నందితకు శాసనసభ సంతాపం: సమావేశాలు రేపటికి వాయిదా..!!



వికారాబాద్ జూలై 23 జనం రిపోర్టర్ : తెలంగాణ అసెంబ్లీ సమావే శాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు సంతాప తీర్మానం ప్రవేశపెట్టడానికి నిర్ణయిం చింది ప్రభుత్వం. కంటోన్మెట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రకటించారు. సంతాప తీర్మానాన్ని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బలపరిచారు. సభ్యులందరూ సంతాపం వ్యక్తం చేసిన తర్వాత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రెండు నిమిషాలు సభ్యుల తో పాటు మౌనం పాటించి.. సభ సమావేశాలను రేపటికి వాయిదా వేశారు.

## అందరం కలసి మత్తును చిత్తు చేద్దాం..!!

### జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జూలై 23 జనం రిపోర్టర్ : జిల్లాలో 31 గంజాయి కేసులలో 104 కేజీ ల 530 గ్రాముల పట్టుకొని సిజ్ చేసిన గంజాయిని వికారాబాద్ కోర్ట్ వారిఅదేశాల మేరకు ఈ రోజు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో లో సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ గ్రామం లో ఉన్న మెడికూర్ ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో కాల్చి వేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవ్వరు కూడా గంజాయి లేదా ఇతర మత్తు కు అలవాటు పడవద్దు. ముఖ్యంగా యువకులు చెడు లక్ష్యాలను కాకుండా మంచి లక్ష్యాలను ఎన్నుకోవాలని. ఎట్టి పరిస్థితులలో కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు, గంజాయి లాంటి మత్తు పదార్థాలు ముందు ఆనందాన్ని కల్గించిన చివరకు జీవితంలో విషాదన్నే మిగిలిస్తాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని, జిల్లాలోని ప్రజలు అందరు కూడా తమ కుటుంబాలలో ఎవ్వరు కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. తల్లి తండ్రులు తమ పిల్లల అలవాట్లపైన దృష్టి పెట్టి మత్తు పదార్థాలు ఇతర చూడు వ్యసనల జోలికి వెళ్లకుండా చూడాలని, పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం, సేవించే వారిపైన దృష్టి పెట్టడం జరిగింది. ఎవరైనా మత్తు పదార్థాలకు లను ప్రోత్సహించిన, సేవించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో ఎవరికైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం




ఉంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మనం అందరం కలసి మన జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చుకొనుటకు మన వంతు బాధ్యతను పూర్తి చేద్దాం జిల్లా ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి , వికారాబాద్, పరిగి, తాండూర్ డి.ఎస్.పి అధికారులు సిఐలు ఇన్స్పెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

## పొన్నూరులో దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్.



పొన్నూరు జూలై 23 జనం రిపోర్టర్ : వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 4,5,6 వార్డుల్లో దోమల నివారణకు మురుగు కాలువల్లో మడ్డిఆయిల్ బాల్స్ వేయించారు. ప్రజలు మురుగు కాలువల్లో చెత్త వ్యర్థాలను వేరేదని కోరారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజానీకానికి తీరని లోటు...

### అసెంబ్లీలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్...



రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ :సాయన్న ముగ్గురు కూతుర్లలో చిన్నవారైనా లాస్య మొదటగా 2015లో టికెట్ నుంచి వార్డ్ నెంబర్ గా పోటీ చేయడం ,2016 లో కవాడీ గూడ కార్పొరేటర్ గా పోటీ చేసి వారి ప్రజాజీవనాన్ని మొదలుపెట్టడం జరిగింది .తదనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సాయన్న కి వారి కుటుంబ సభ్యుల ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని, భావించి చాలా చురుకుగా ఆ ప్రాంత ప్రజలకు సేవలందించిన వ్యక్తిగా పేరు గాంచారు.కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని ఆలోచనలో భాగంగా నందిత సాయన్న వారసులుగా ముందుకు సాగాలని ఆ పార్టీ ఆలోచన చేయడం,సాయన్న అనారోగ్యంతో మరణించడం, రెండు సంవత్సరాల కంటే ముందే లాస్య తండ్రి సాయన్న కోరిక మేరకు ఇంకా ప్రజా జీవితంలో ఇంకా వేగంగా మెరుగైన రీతిలో పనిచేయడానికి సాయశక్తుల పని చేశారు,స్థానికంగా గొప్ప గుర్తింపు కూడా సాధించడం జరిగింది.అనారోగ్యంతో సాయన్న మృతిచెందగా ఆయన వారసులుగా, లాస్య కుటుంబ పరంగా మరి వారందరూ ఆలోచన చేసి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసి చిరుప్రాయంలోనే పెద్ద మెజారిటీతో గెలుపొందారు.దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలోనే వారు మనందరి దగ్గర నుంచి దూరం కావడం చాలా విషాదకరం. సాయన్న వారసత్వాని కొనసాగిస్తూ కుమారి లాస్య నందిత కంటోన్మెంట్ ప్రజలు మన్ననలు పొందుతున్న తరుణంలో, ఆకస్మికంగా మరణించడం వారి కుటుంబానికి కాకుండా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకి వారి అభిమానులకు ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని అసెంబ్లీలో మాట్లాడడం జరిగింది.

## మల్లికార్జున్ ఖర్గే గారిని మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్..!!



వికారాబాద్ జూలై 23 జనం రిపోర్టర్ : శంకర్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్రంలోని నెరవే చాలని రంగారెడ్డి జిల్ల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ కరిగే గారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమస్యలను పూర్తిగా వివరించారు. ఆమె మాట్లాడుతూ భారతేదేశానికి చెందిన రాజకీయ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి. ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా శంకర్ పల్లీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ పాల్గొన్నారు........

## రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు ఎలుకలపల్లి గేట్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...



రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : ఎన్టీపీసీ రిజర్వాయర్ పై ఉన్న బూడిద టెండర్ ను ప్రభావిత ప్రాంతాలైన లక్ష్మీపూర్, ఎల్కపల్లి, గుంటూర్ పల్లి,మారేడుపాక గ్రామాలకు ఇవ్వకుండా ఆన్లైన్ టెండర్ ను వ్యతిరేకిస్తూ,మంగళవారం రామగుండము శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాలతో ఎల్కలపల్లి గేట్లో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొనడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. ఆన్లైన్ టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి ప్రభావిత ప్రాంతాలకు వెంటనే బూడిద టెండర్లను ఇవ్వాలని ఎన్టీపీసీ ఎచ్ అర్ లను హెచ్చరించడం జరిగింది.సొసైటీ లు ఏర్పాటు చేసి ప్రజల ద్వారానే బూడిదను ఇవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్ష అని ,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ సర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.





## అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం, పలువురు మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్

### దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత సంతాప తీర్మానం అసెంబ్లీ లో ప్రసంగించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....





రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : మంగళవారం వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీ హాలు లోకి బయలుదేరే ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి సాధరంగా ఆహ్వానం పలకడం జరిగినది. అదే విధంగా పలువురు మంత్రులు ఐటి మరియు పరిశ్రమల, శాఖ శాసనసభ వ్యవహారముల శాఖ మాత్యులు శ్రీధర్ బాబు తో పాటు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ మురళి లను మర్యాదపూర్వకంగా కలిసి అసెంబ్లీ సమావేశాల గురించి హాలులో జరిగే పలు చర్చల గురించి ,సంబంధిత విషయాల గురించి మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ విప్ లు పాల్గొన్నారు.

## భారీ వర్షం వల్ల పిడుగు పడి ఎద్దు మృతి..!!




వికారాబాద్ జూలై 23 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం ఏబ్బనూర్ గ్రామంలో ఈ సాయంత్రం ఈదురుగాలు ఉరుములతో కూడిన భారీ వర్షం కి చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. బేగారిరాజయ్య తండ్రి చంద్రయ్య కూ చెందిన ఎద్దు.అయ్యరొల్ల వ్యవసాయ పొలం దగ్గర పిడుగు పడి మృతి. అక్షరాల సుమారుగా లక్ష ఇరవై వేల రూపాయలు ఉంటుందన్న గ్రామ రైతులు రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామంలో ఉన్న రైతులు వేడుకున్నారు..

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి..!!

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!





వికారాబాద్ జూలై 23 జనం రిపోర్టర్ : ఆషాడ మాసం బోనాల సందర్భంగా శివారెడ్డి పెట్ మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ తాండలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కౌన్సిలర్ మొముల స్వాతి రాజ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, పరశు రాం నాయక్, మాలే లక్ష్మణ్, మొముల రాజ్ కుమార్, మల్లికార్జున్ గౌడ్, రవి నాయక్, సందీప్, రమేష్ నాయక్, బాబ్యా నాయక్, నరేందర్ నాయక్, స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది, ఎందరికో ఆదర్శం...

### ఈనెల 28న జరిగే సంతాప సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ....




రామగుండం **జూలై 23 జనం రిపోర్టర్ :** మంగళవారం గోదావరిఖని కార్యాలయంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పది. ఆచరణీయమైనది అని అన్నారు. అనుసరణీయమైనది. పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పరిచేయడం అమోఘమైనది. రాజకీయంగా సిద్ధాంత పరంగా సరి అయిన ప్రజా పంథా కోసం నిలబడ్డతీరు ఆచరణీయమైనది. 50 ఏళ్ల పాటు ఎన్నో ఆటుపోట్లను దాడులను విమర్శలను వేధింపులను ఎదుర్కొని తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం విషాదకరం, విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితానికి సైతం వెళ్లి సత్తుపల్లి మణుగూరు అశ్వాపురం ప్రాంతాల్లో ప్రతిఘటన దళాలలో ఎమర్జెన్సీ అనంతరం లీడర్ గా, ఖమ్మం హైదరాబాద్ వరంగల్ జిల్లాలో వీరి కుటుంబం మొత్తం విప్లవోద్యమంతో తెలంగాణ సాయుధ పోరాటంతో పెనవేసుకొని ఉన్నది.ఆయన జీవితం మజిలీలో క్రమశిక్షణతో సాగిన కృషిని మననం చేసుకుంటూ ఆ విప్లవ కమ్యూనిస్టు నాయకుడికి నివాళులు అర్పిస్తూ, జూలై 19 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంతాప సభలు సమావేశాలు నిర్వహించాలని, జూలై 28న.రాష్ట్రస్థాయి సంతాప సభకు విప్లవ శ్రేణులంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ సభ్యులు తోకల రమేష్, గూడూరి వైకుంఠం, ఆడేపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కలవల రాయమల్లు, పెండ్యాల ఓదెలు, రాసపెల్లి వాస్తవ్, కోడూరి త్రిమూర్తి, రాసపల్లి రాజేష్, గోవిందుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా రాష్ట్రంలో రక్తాన్ని పారిస్తున్నారు

-45 రోజులుగా రాష్ట్రంలో రాక్షస పాలన
-ప్రస్తుత పాలన హత్యలు అత్యాచారాలు దోపిడీలు
-ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా ఇచ్చిన హామీలు అటకెక్కినట్టే
-రాష్ట్రంలో శాంతిభద్రతల కరువు
-ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా పాలన చేయండి
-మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం




ఆమదాలవలస, **జూలై 23 జనం రిపోర్టర్ :** రాష్ట్రంలో హత్యలు, హత్య ప్రయత్నాలు, హత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల ధ్వంసం ఇది ఈరోజు రాష్ట్రంలో కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న కొత్త పాలన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా రక్తాన్ని పారిస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు ఆమదాలవలస తన నివాసంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం వచ్చి 45 రోజులు రోజుల్లో 35 హత్యలు 35 హత్య ప్రయత్నం 20 అత్యాచారాలు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతి భద్రతలను నెలకొల్పాలని ఆయన అన్నారు చిత్తూరు జిల్లా పుంగనూరులో ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డి మాజీ ఎంపీ రెడ్డప్ప ఇల్లపై దాడి చేసి వారి వాహనాలు నిప్పు పెట్టి ధ్వంసం చేశారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు వినుకొండలో మైనార్టీ యువకుడు రషీద్ ను నడిరోడ్డుపై నరికి చంపి రాక్షస పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతిభద్రతపై దృష్టి పెట్టండి అని హితవు పలికారు. ప్రజలు పాలించండి అని అధికారమిస్తే రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారని ఎద్దేవ చేశారు ప్రభుత్వాన్ని ఎప్పుడు ఒకరే పాలించారని హెచ్చరించారు ప్రజలు మీరు ఇచ్చిన మేనిఫెస్టోని నమ్మి ఓట్లు వేసి గెలిపించాలని ఆ హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన అన్నారు జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కులం మతం పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన మొనగాడు మగాడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని ఎరువులు విత్తనాలు పూర్తిస్థాయిలో అందించలేదని వచ్చిన అరకొర విత్తనాలు ఎరువులు స్థానిక నాయకుల ఇళ్లల్లో వేసుకొని పసుపు కండువా వేసుకున్న వారికి అందిస్తున్నారని విమర్శించారు రైతుకు అందవలసిన పంటసాయం అందక ఎదురుచూస్తున్నారని వాటిపై దృష్టి పెట్టి పంటసాయం అందించాలని ఆయన కోరారు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అటకెక్కించినట్టే అని ఆయన విమర్శించారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంత మంది పిల్లలకు 15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఒక్కరికే ఇస్తామని ప్లేట్ పెరాయించారని ఆయన ఎద్దేవా చేశారు ఇప్పటికైనా ప్రజల మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ప్రజలకు మేలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు దుంపల శ్యామలరావు పాల్గొన్నారు

## విద్యతోపాటు వినయత నేర్చుకోవాలి

### ఎంఈఓ బొడ్డేపల్లి ధనుంజయరావు



**జూలై 23 జనం రిపోర్టర్ :** విద్యార్థులు విద్యతోపాటు వినయత నేర్చుకోవాలని మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బూర్జ మండలం విద్యాశాఖ రెండవ అధికారి. బొడ్డేపల్లి ధనంజయరావు అన్నారు. సోమవారం నాడు. రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసిన శిక్ష సప్తసే కార్యక్రమంలో భాగంగా బుర్జా మండలం ఓ వి. పెట ఆదర్శ పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు అనంతరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఆ తదనంతరం. శిక్ష సప్తసే కార్యక్రమం మొదటిరోజు భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన. పర్యవనం పరిరక్షణ ప్రాజెక్టులను. ఎంఈఓ. బీ. ధనుంజయరావు పరిశీలించారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపైఅవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ .బి. శ్రీనివాసరావు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ .చింతాడ కృష్ణారావు. జువాలజీ ఉపాధ్యాయులు టి శివప్రసాద్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సిహెచ్. సురేష్ .టీ మీనా. పి రమణమూర్తి. .తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బింగి కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని

ఆముదాలవలస **జూలై 23 జనం రిపోర్టర్ :** ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం చిన్న లంకాం గ్రామంలో బింగి పెంటమనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం. గ్రామంలో బింగి పెంటమనాయుడు కోడలు బింగీ ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబాన్ని సోమవారం స్పీకర్ తమ్మినేని పరామర్శించారు , మృతికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ తో పాటు వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎంపీపీ కర్నెన నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాసరావు సర్పంచులు కాగితపల్లి జగన్ వేగి రాజారావు బురి శ్రీరామ్ మూర్తి పప్పల వెంకటరమణ బెజ్జి పురపు అప్పలనాయుడు సిరిపురపు శ్రీను స్థానిక నాయకులు బింగీ కృష్ణ సింహాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడులు ఇబ్రహీంపేట ఇసుక డిపో నుండి మూడు తెలంగాణ లారీలనుపట్టుకున్న అధికారులు




కుకునూరు **జూలై 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా కుకునూరు మండలం నుండి ఇబ్రహీంపేట నుండి ఇసుక డిపోల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకున్నారు పేదలకు ఉచితంగా ఇసుక ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యం. కలెక్టర్ వెట్రిసెల్వికి ఇసుక అక్రమ తరలింపుపై ఫిర్యాదు రావడంతో విచారణ చేయమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ కు ఆదేశం. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో పోలవరం డియస్పి, డిడి మైన్స్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిమితికి మించి ఉన్న లారీలను లంకాలపల్లి నుంచి అశ్వారావుపేట కాటాకు తరలించడం జరిగింది. ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. డీపీఓ మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీనివాస విశ్వనాథ్ కుక్కునూరు మండలం, ఇబ్రహీంపేట ఇసుక డిపో నుంచి పరిమితికి మించి ఇసుకను తీసుకెళ్తున్న మూడు తెలంగాణ లారీలను పట్టుకున్న అధికారులు.

## కుక్కునూరు మండల ప్రజలందరి తరుపున కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు



కుక్కునూరు **జూలై 23 జనం రిపోర్టర్ :** మన రాష్ట్ర ప్రజలందరూ చాలా ఆనందపడే రోజు ఎందుకంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కేంద్ర బడ్జెట్ సమావేశంలో మన అమరావతికి 15 వేల కోట్లు ప్రకటించినందుకు చాలా ఆనందంగా ఉందని కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మల్లిశెట్టి నాగు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇవే కాకుండా కుక్కునూరు మండలంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మూడుసార్లు కలిసి ముఖ్యంగా మా కుక్కునూరు మండలంలో రోడ్ల సమస్య ఎక్కువగా ఉంది కావున కుక్కునూరు మండలంలో రోడ్లను నిర్మించాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఆయన అన్నారు

## సింగరేణి లో 190,240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్స్ కి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వాలి....



రామగుండం **జూలై 23 జనం రిపోర్టర్ :** సింగరేణి లో 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్స్ కి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వాలని , అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 35 % లాభాల వాటా గా వెంటనే ప్రకటించాలని సింగరేణి సి ఎం డీ బలరాం నాయక్ ని కలిసి కోరిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్. మంగళవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు సింగరేణి సంస్థ సి ఎం డి బలరాం నాయక్ ని కలిసి పలు సమస్యల పై చర్చించారు. ముఖ్యంగా సంస్థ లో కొత్తగా ఉద్యోగం పొంది 2023 డిసెంబర్ 31 నాటికి 190,240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్స్ కు ఇంకా జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వలేదని, వారికి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్లు ఇవ్వాలని, అంతే కాకుండా 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు కావస్తున్నా ఇంకా లాభాల వాట ప్రకటించలేదని, వెంటనే లాభాల వాటా 35 శాతం ప్రకటించి వాటిని ఆగస్ట్ నెలలో కార్మికులకు చెల్లించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ...



రామగుండం **జూలై 23 జనం రిపోర్టర్ :** కమాన్ పూర్ మండలకేంద్రానికి చెందిన రెడ్డి అభిలాశ్, కిష్టంపల్లె కు చెందిన గుంజపడుగు నర్సయ్య లు ఇటీవలే మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మార్త సుధాకర్ ప్రమాదంలో గాయపడగా, వారిని పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.ఈ పరామర్శ కార్యక్రమాల్లో వారి వెంట కమాన్ పూర్ మండల నాయకులు పాల్గొన్నారు.


## బ్రిడ్జికి తాత్కాలిక మరమత్తులు చేయించిన ఎమ్మెల్యే సత్యం





రామడుగు, **జూలై 23 జనం రిపోర్టర్ :** రామడుగు గ్రామ శివారులోని రామడుగు-కరీంనగర్ రహాధారి మద్యగల వాగు పై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడం వల్ల నూతన బ్రిడ్జి ను నిర్మించిన విషయం విధితమే. అయినప్పటికి కొన్ని ప్రతికూల కారణాల వల్ల ఆ బ్రిడ్జి ప్రజల రవాణ సౌకార్యార్ధం అందుబాటులోకి రాలేకపోయింది .ప్రస్థుతం కురుస్తున్న వర్షాల వల్ల ప్రజల రాకపోకలకు జరిగే ఇబ్బందుల గుర్తించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు పోలీస్ వారి సహకారంతో పాత బ్రిడ్జి మీద మొరం పోయించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామడుగు ఎస్ఐ మామిడాల సురేందర్ మరియు సిబ్బంది,తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్,మాజీ సర్పంచ్ కోల రమేష్,స్వామీ భరత్ ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో మేకల రాజ్ కుమార్



కరీంనగర్, **జూలై 23 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ 1వ వార్డు(కొత్తపల్లి) చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మేకల రాజ్ కుమార్ హుజురాబాద్ మండలం తరపున నామినేషన్ వేయడం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా తప్ప ఇంకో జెండా తెలియకుండా పెరిగి కష్ట నష్టాల్లో సైతం పార్టీలో ఉంటూ ఒక కార్యకర్తగా, మెంబర్ షిప్ ఎన్రోలర్ గా, వార్డ్ ఇంచార్జ్ గా పని చేసిన తనను హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా దీవించి గెలిపించగలరని కోరుచున్నారు.

## కాట్రావులపల్లి పీహెచ్సీ ప్రధాన వైద్యులు డాక్టర్ రాజశేఖర్ స్టాప్ డయేరియా కార్యక్రమం చేపట్టారు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **జూలై 23 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం జూలై ఒకటో తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు స్టాప్ డయేరియా అనే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని జగ్గంపేట మండలం కాట్రావులపల్లి పీహెచ్సీ ప్రధాన వైద్యులు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు రాకుండా జులై ఒకటో తారీకు నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాలలోని ఇంటింటికి తిరిగి ఆ యొక్క గృహాలలో జ్వర పీడితులు, డయేరియా పేషెంట్లు ఉంటే గుర్తించి వారిని ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్లు గ్రామంలో ఉన్న నీటి వనరులు, ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా క్లీనింగ్ జరుగుతుందా లేదా అనే విధానాన్ని పరిశీలించడంతోపాటు చివరి కులాయి వరకు ఫ్లోరినేటెడ్ వాటర్ అందుతుందా లేదా అనే దానిపై పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ నెలాఖరు నుంచి ప్రతి నెల ఆఖరులో స్వచ్ఛ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ద్వారా డెంగ్యూ, మలేరియా జ్వరాలు రాకుండా అరికట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి మురికిగుంటలు ఎక్కడ ఉన్నాయి, గృహ పరిసర ప్రాంతాల్లో నీరు నిలవ ఎక్కువ శాతం ఉంటే వాటిని గుర్తించి శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు.

## గోదావరిఖని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశం...




రామగుండం **జూలై 23 జనం రిపోర్టర్ :** గోదావరిఖని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు తిలక్ నగర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఈదునూరి.రామకృష్ణ, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసంపల్లి .రాజేందర్ మాట్లాడుతూ, సింగరేణి సి ఎస్ ఆర్ నిధులను గత ప్రభుత్వం బి అర్ ఎస్ లాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దుర్వినియోగం చేస్తూ, సింగరేణి ప్రభావిత ప్రాంత అభివృద్ధి కి కాకుండా, 4 కోట్ల రూ. లను సివిల్స్ లో ప్రిలిమినరీ పరీక్ష పాసై న వారికి ,1 లక్ష చొప్పున ఇస్తా అని ముఖ్యమంత్రి చెప్పడం ,ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తూ,అలాగే సింగరేణి కార్మికులకు మంచి నీరు, మెడికల్, ఇతర సదుపాయాలు ఇవ్వకుండా, ఎన్నికలలో గెలిచిన గుర్తింపు సంఘం ఎఐటియు సి , అలాగే ఐఎన్టియుసి లు చోద్యం చూస్తూ ఉండటం, కార్మికుల కు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ,పెద్ద ఎత్తున ఆందోళన కి చేపడుతామని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు పిలుపు ఇస్తోంది .ఈ సమావేశంలో ఐఎఫ్టియు డివిజన్ అధ్యక్షుడు జి.మల్లేశం, ఐఎఫ్టియు డివిజన్ ఉపాధ్యక్షుడు చింతల శేఖర్, ఐఎఫ్టియు డివిజన్ కార్యదర్శి సంబోజి. రాజేంద్ర ప్రసాద్, పాల్గొన్నారు.

## పి. అంకంపాలెంలో చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కూటమి నాయకులు



జీలుగుమిల్లి **జూలై 23 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి .అంకంపాలెం గ్రామంలో కేంద్ర బడ్జెట్ 15 వేల కోట్లు రాష్ట్రానికి ఇవ్వగా పి అంకంపాలెం లో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి అమరావతి నిర్మాణానికి 15000 వేలు కోట్లు కేటాయించినారు ఇంకా కావాలంటే ఇస్తామన్నారు, ఆంధ్ర రాష్ట్రానికి సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తూ భారీ ఎత్తున నిధులు విడుదల చేయడమైనది పోలవరం ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయింపు ,ఇంతచేసిన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడుకి ,పవన్ కళ్యాణ్, కి



అంకంపాలెం గ్రామం తరపున శుభాకాంక్షలు తెలిపారు కూటమి నాయకుల తరపునప్రత్యేక ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శీను, టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఇంటింట ఇన్నోవేషన్ అవగాహన సదస్సు





కరీంనగర్, జూలై 23 జనం రిపోర్టర్ : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సైనిక్ స్కూల్ లో ఇంటింటా ఇనోవేటర్ 6వ ఎడిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ శ్రీనివాస్ ఇ. మేనేజర్ మరియు డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ మణిదీప్ విజ్ఞప్తి చేశారు." ఇంటింట ఇన్నోవేటర్-2024" కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... నూతన ఆవిష్కరణలు సమాజానికి, వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని, వాటిని ఉపయోగించుకోవడం ద్వారా యువత ముందుకు వెళ్లగలరని వివరించారు. సైనిక్ స్కూల్ ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించడంలో సహాయపడ్డారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఖాకీ యూనిఫారంలో పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా తమ ఆలోచనల్ని, సృజనాత్మకతను వికసించడానికి కావాల్సిన ప్రేరణ పొందారు. మొత్తం కార్యక్రమం చాలా స్ఫూర్తిదాయకంగా, విజ్ఞానపరంగా సాగింది.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు,కన్సల్టెంట్స్ నిర్వహించిన ఆమోర్ హాస్పిటల్...




రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : .మంగళవారం కూకట్ పల్లి "వై"జంక్షన్ హైదరాబాద్ లో ఉన్న అమోర్ హాస్పిటల్ యాజమాన్యం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యపరీక్షలు, సలహాల శిబిరం నిర్వహించబడింది. ఈ రోజు దాదాపు 150 విశ్రాంత ఉద్యోగులకు రక్త పరీక్షలు చేసినారు. ఈ కార్యక్రమంలో అమోర్ హాస్పిటల్ మేనేజింగ్



డైరెక్టర్, ఆపరేషన్ మేనేజర్ పి.ఎన్. నాగేంద్ర ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీస కనకయ్య,టి.ఉమాకర్, రాజనర్సు, బోగ వెంకటస్వామి,ఇతర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వారికి విశ్రాంత ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

# మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్...

### మీడియా సమావేశం లో విమర్శించిన బొంతల రాజేష్ ,మహంకాళి స్వామి...



రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ :గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం. పాల్గొన్న బొంతల రాజేష్ నగర కాంగ్రెస్ అధ్య క్షులు, కార్పొ రేటర్ మహంకాళి స్వామి ,తిప్పారపు శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి రామగుండం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నిన్న సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మతిభ్రమించినట్లు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి మతి భ్రమించింది. పది సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ రైతులు తీసుకున్న ఋణాన్ని మాఫి చేస్తానని, 20,25,50 వేల రూపాయలు దఫాలుగా ఇస్తే రైతులు తీసుకున్న రుణానికి కేవలం వడ్డీకే సరిపోయిందని, వ్యాఖ్యానించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.వారి కుటుంబంలో విషాదం ఘటనలు చోటు చేసుకున్నవి .కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో చెసిన డిక్లరేషన్ ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని, నెల రోజుల ముందుగానే రుణమాఫీ చేయడంతో టీఆర్ఎస్ నాయకులకు పిచ్చి లేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కార్పొరేటర్ మహంకాళి స్వామి ఎద్దేవ చేశారు. రైతుల వద్దకు వెళ్లి మీ టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ, మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చేసిన రుణమాఫీ పై రైతుల వద్దకు వెళ్లి మాట్లాడు తెలుస్తది వాళ్ళు తగిన బుద్ధి చెప్తారన్నారు. రామగుండం నియోజకవర్గానికి 2018లో ఎలక్షన్స్ సందర్భంగా వచ్చిన కేసీఆర్ నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రకటించారు. ప్రకటించిన పది సంవత్సరాలు మిరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక్కసారి అయినా నిరుద్యోగ భృతి గురించి మాట్లాడినవా చందర్ కెసిఆర్, కేటీఆర్ లతో కలిసి ఫోటోలకు పోజులకు పరిమితమైన నువ్వు నిరుద్యోగ భృతి గురించి ఏనాడైనా మాట్లాడినవా అని మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించిన కార్పొరేటర్ మహంకాళి స్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నాలుగు నెలల్లోనే ఐదు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టితే జీవించుకోలేక, మతిపోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మాజీ చందర్. జెన్ కో ను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయాలని మాట్లాడుతున్నావ్ పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నప్పుడు గుడ్డు గాడిద పండ్లు తోమ పోయినవా అని ఎద్దేవ చేశారు మహంకాళి స్వామి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే, తెలంగాణ రాష్ట్రానికి ఇండస్ట్రీస్ తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్న మంత్రివర్యులు శ్రీధర్ బాబు రామగుండం నియోజకవర్గం లో పాలకుర్తి, అంతర్గాం మండల గ్రామాలలో రైతుల వద్దకు వెళ్లి రుణమాఫీ అందిందా లేదా అని అడిగి తెలుసుకుంటున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.ఎద్దైన తప్పిదం వల్ల ఋణమాఫీ కాకపోతే నేరుగా నా దృష్టికి తీసుకురండి అని రైతులకు భరోసా ఇస్తూ, ఏ ఒక్క రైతుకు కూడా ఏ కారణం చేతను రుణమాఫీ ఆపొద్దు ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని, ఆదేశాలు జారీచేసిన రామగుండం ఎమ్మెల్యే. పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నప్పుడు చాతకాక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత మీ మీ టిఆర్ఎస్ పార్టీదే.మా కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరాధారణ ఆరోపణలు చేస్తే ఊరుకోము ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కార్మిక సంఘం నాయకులు మిరియాల రాజిరెడ్డి సింగరేణి నిధులు 1500 కోట్లు తరలించినప్పుడు యెద పోయినవ్ అప్పుడు సోయి లేదా నీకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడి నైతిక హక్కు నీకు లేదన్న కార్పొరేటర్ మహంకాళి స్వామి. ఈ సమావేశంలో మహంకాళి స్వామి తో పాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రంపై రేవంత్ ఆగ్రహం..!



హైదరాబాద్ : బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అనే పదాన్ని నిషేధించిందని సీఎం రేవంత్ అన్నారు. నేను మూడు సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలంటూ విజ్ఞప్తి చేసినా వివక్ష చూపిందన్నారు. తెలంగాణ అని పలకడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియనే మోడీ తప్పు బట్టారు. మూసీ రివర్ ప్రాజెక్ట్ కోసం నిధులు ఇవ్వమని కోరాం. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈ బడ్జెట్ కుర్చీ కా బచావో బడ్జెట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోడీని పెద్దన్నగా భావించాం. కేవలం కిడ్ బ్రో అన్నట్టుగా బడ్జెట్ ఉందని తెలిపారు. బడ్జెట్ పై అసెంబ్లీలో రేపు తీర్మాణం చేసి ప్రధానికి పంపుతామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కి ఎందుకు ఇచ్చారని మేము అడగడం లేదు. తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బానిసలుగా ఆలోచించకూడదు. తెలంగాణ పౌరులుగా ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి...

### -రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్....

రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సూచించారు . కరీంనగర్ కేంద్రంగా పని చేస్తున్న ప్రతిష్టాత్మక వైద్య సంస్థ మెడికవర్ ఆద్వర్యంలో మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ కాంత్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ, నలబై సంవత్సరాల వయస్సు దాటిన వ్యక్తులు కనీసం ఏడాదికి ఒక సారి అన్నిరకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ప్రాధమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చాలా మందికి హృద్రోగ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ శిబిరంలో గుండె జబ్బులపై ప్రధానంగా దృష్టి సారించి బీపీ , షుగర్ పరీక్షలతో పాటుగా ఇ సి జి , 2 డి ఎకో పరీక్షలు కూడా ఉచితంగా చేస్తుండడం పట్ల మెడికవర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ను అభినందించారు. నగర పాలక సంస్థ కార్మికులు , ఉద్యోగులతో పాటు కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మెడి కవర్ ఆసుపత్రి సిబ్బందిని కోరారు. వైద్య పరీక్షల కోసం వివిధ ఆసుపత్రుల చుట్టూ తిరిగి డబ్బు , సమయం వృధా చేసుకోకుండా నగర పాలక సంస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన




కోరారు. నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ. వ్యాధుల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో గ్లౌజులు , మాస్కులు , షూ లు ధరించాలని కోరారు. నిరంతరం నగర పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకునే కార్మికులు జబ్బుల బారిన పడే అవకాశం ఎక్కువ ఉంటుందని, క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత పరీక్షలతో పాటు ఉచిత మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలడానికి ఎక్కువ అవకాశం ఉన్న నేపథ్యంలో వ్యాధి లక్షణాలు ఉన్నా , లేక పోయినా మెడి కవర్ ఆసుపత్రి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకొని ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉన్నాయని మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు గుర్రం కిరణ్ తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది మున్సిపల్ ఉద్యోగులు , కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మెడి కవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ నాగ రాజు , ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు వేణుగోపాల్ , వైద్యులు హర్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కన్సల్టేషన్ సేవలు అందించారు. మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ , హరీష్ , యూనస్ , మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని సమన్వయం చేశారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి దక్కింది శూన్యం...

రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేసి తెలంగాణా రాష్ట్రాన్ని విస్మరించారు....

బడ్జెట్ మొత్తంలో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన లేదు, విభజన హామీల అమలు ఊసే లెకపోవడం బాధాకరం.....

-మద్దెల దినేష్....







రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించలేదని కేంద్రం ప్రభుత్వానికి తెలంగాణకు పై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ, తీవ్ర అన్యాయం చేసారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ విమర్శించారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెడితే తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది పెద్ద గుండు సున్నానే అని రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని ,గతం నుండి తెలంగాణా రాష్ట్ర ప్రజల పక్షాన పోరాడుతూ కోరుతున్న కనీసం దానిపై ఉసే లేదని విమర్శించారు.బీజేపీ కక్షపూరిత, స్వార్థ రాజకీయాలకు ఇదే నిదర్శనం అని వాపోయారు. తెలంగాణకు అధికారికంగా రావాల్సిన ఒక్క విభజన హామీ కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న బీజేపీ సర్కార్, తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లతో పట్టం కట్టిన కూడా తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం బీజేపీ మూర? త్వానికి నిదర్శనం అన్నారు.ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం ఊసే లేదని, సింగరేణి సంస్థ అప్మేల్ గురించి మాట్లాడ కపోవడం బాధాకరం అని,రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా గూర్చి మాట్లాడ కపోవడం దురదృష్టకరం అన్నారు. ఐఐఎం సహా జాతీయ సంస్థలను, నవోదయ విద్యాలయాలు, సైనిక్ పాఠశాలలు మంజూరు చేయాలని గతం నుండి కోరుతున్న పట్టింపు లేకుండా ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ నుంచి ముంబై-నాగపూర్, బెంగళూరు-చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు గురించి స్పందన లేదన్నారు.మెగా పవర్లూమ్ క్లస్టర్తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు కేంద్రం స్పందించ కపోవడం బాధాకరం అన్నారు.సాక్షాత్తూ తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా కేంద్రం పట్టించు కోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణలో 16 ఎంపి స్థానాలను జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించా లన్నారు.తెలంగాణ నుండి 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం మాత్రం నిధులు ఇవ్వక పోవడం తెలంగాణ ప్రజలను ఆవవ మనిచడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పక్కన ఉన్న సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రం మిద ఉంటే బాగుండు అన్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు అని అవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ బడ్జెట్ కేవలం బిజెపి మిత్రపక్షాల కొరకు బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనపెట్టరాన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, లకు బడ్జెట్ లో ఆశాజనకంగా లేదన్నారు. సింగరేణి కార్మికుల ఐటి రద్దు ఉసే లేదని రైతులకు న్యాయం జరిగే బడ్జెట్ కాదని దినేష్ విమర్శించారు.

# అంతరాష్ట్ర సరిహద్దు సిర్వాంచ బ్రిడ్జ్ అర్జున్ గుట్ట ఫెర్రి పాయింట్ ను సందర్శించి ,ప్రాణహిత వరద ఉధృతి పరిశీలించిన సీపీ ....

### -భారీ వర్షాల, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి....

### -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...

రామగుండం జూలై 23 జనం రిపోర్టర్ : భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణహిత, గోదావరి వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశించారు.





మంచిర్యాల జోన్ కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అర్జున్ గుట్ట వద్ద ఉన్న ఫెర్రి పాయింట్ సందర్శించి ప్రాణహిత వరద ఉధృతి ని పరిశీలించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రాణహిత వరదల వలన తలెత్తిన పరిస్థితులను పర్యవేక్షించి, పరివాహక ప్రాంత చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయి ఎలాంటి అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు తెలుసుకోవడం కోసం ఈ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి, ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణా పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు, వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం, లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. అత్యవసరమ యితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని, జలపాతం లను, చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో ఏపీకి పెద్దపీట

కేంద్ర బడ్జెట్ 2024-25 ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశ పెట్టారు. వరుసగా ఏడుసార్లు బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు నిర్మలా సీతారామన్. రూ. 48.21 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. మొత్తం ఆదాయం రూ. 32.07 లక్షల కోట్లుగా ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. ద్రవ్యలోటు 4.3 శాతంగా ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం రూ. 15 వేల కోట్లు కేటాయించారు. అమరావతి కోసం భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు

నీట్ యూజీ-2024 పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తెలిపింది. నీట్ ప్రశ్నా పత్రం లీకైనందున ఈ పరీక్షను మళ్లీ నిర్వహించాలని దాఖలైన పిటిషన్లపై జూలై 23న ఉన్నత న్యాయస్థానం తీర్పును వెల్లడించింది. పేపర్ లీక్ తో పరిమిత సంఖ్యలో విద్యార్థులు లబ్దిపొందారని కోర్టు అభిప్రాయపడింది. ఈ కారణంగా మళ్లీ పరీక్ష నిర్వహిస్తే 24 లక్షల మంది విద్యార్థులు ఇబ్బంది పడతారని ఉన్నత న్యాయస్థానం తెలిపింది.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం: రేవంత్ రెడ్డి

కేంద్ర బడ్జెట్ 2024-25 లో తెలంగాణకు మొండిచేయి చూపారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన కోరారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ మంత్రివర్గం నుంచి వైదొలగాలని ఆయన డిమాండ్ చేశారు. కుర్చీని కాపాడుకొనే బడ్జెట్ గా ఆయన సెటైర్లు వేశారు. ఏపీ పునర్విభజన చట్టమంటే ఏపీ ఒక్కటే కాదు... తెలంగాణ కూడా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏపీ, బీహార్ కోసమే బడ్జెట్ పెట్టినట్టుగా ఉందన్నారు.

కమలా హారిస్ కు పెరుగుతున్న మద్దతు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పార్టీలో నాయకుల్లో సగానికి ఎక్కువ మంది తనకు మద్దతిస్తున్నరని కమలా హారిస్ చెప్పారు. అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకున్నారు. కమలా హారిస్ కు తన మద్దతును ప్రకటించారు. బైడెన్ ప్రచార బృందంతో కమలా హారిస్ భేటీ అయ్యారు. తనకు మద్దతివ్వాలని ఆమె కోరారు.

స్మితా సభర్వాల్ వ్యాఖ్యలపై సీతక్క ఆగ్రహం

దివ్యాంగులపై ఐఎఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు దివ్యాంగులను కించపర్చేలా ఉన్నాయన్నారు. స్మితా సభర్వాల్ తన ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని మంత్రి సూచించారు. వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుందన్నారు. ఆలిండియా సర్వీస్ ఉద్యోగులకు దివ్యాంగుల కోటా అవసరమా అని ఆమె ప్రశ్నించారు.

వివేకా హత్యపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

వైఎస్ వివేకా హత్య చేశారనే ప్రశ్నకు త్వరలోనే జవాబు వస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. మంగళవారం ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగించారు. వివేకా హత్య కేసు అనేక మలుపులు తిరిగిందన్నారు. విచారణాధికారిపై కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు కేటాయించడం అమరావతికి మళ్లీ మంచి రోజులు వచ్చాయనే ఆశ కన్పిస్తోందన్నారు. క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఉద్దేశ్యంతో టీడీపీ

# రష్యా అథ్లెట్లు అనాథల్లా..

ఒలింపిక్స్‌లో ఒకప్పుడు రష్యాది తిరుగులేని ఆధిపత్యం. ఆ దేశం నుంచి వందల మంది అథ్లెట్లు బరిలోకి దిగేవారు. పతకాలూ పెద్ద ఎత్తున కొల్లగొట్టేవాళ్లు. అగ్ర స్థానం కోసం అమెరికాతో సై అంటే సై అంటూ ఢీకొట్టేది ఆ దేశం. అలాంటిది ఇప్పుడు రష్యా నుంచి కేవలం 15 మంది అథ్లెట్లు మాత్రమే పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఆ 15 మంది పేర్ల వెనుక కూడా రష్యా ఉండదు. తటస్థ అథ్లెట్లుగానే పోటీ పడబోతున్నారు. తమ దేశ జెండా చేబూనే అవకాశం వారికి లేదు. రష్యా అథ్లెట్లు పతకం గెలిచినా ఆ దేశ జాతీయ గీతం వినిపించదు. డోపింగ్ కుంభకోణం కారణంగా 2020 ఒలింపిక్స్‌లోనూ రష్యా క్రీడాకారులు తమ దేశపు జెండా లేకుండానే పోటీ పడ్డారు. కానీ అప్పుడు పూర్తి స్థాయి జట్లే బరిలోకి దిగాయి. టోక్యోలో 330 మంది రష్యా అథ్లెట్లు పోటీ పడితే.. 20 స్వర్ణాలు సహా 71 పతకాలు సాధించారు. కానీ ఈసారి పరిస్థితి పూర్తి భిన్నం. ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా యుద్ధం చేస్తుండడంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ రష్యాపై నిషేధం విధించడమే కాక.. ఆ దేశ అథ్లెట్లు పారిస్‌లో పోటీ పడాలంటే కొన్ని షరతులు పెట్టింది. అథ్లెట్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఉక్రెయిన్ యుద్ధానికి మద్దతు ప్రకటించి ఉండకూడదు. సైన్యంతో ఒప్పందం కలిగి ఉండకూడదు. వ్యక్తిగత ఈవెంట్లలో పోటీ పడే క్రీడాకారులకు మాత్రమే అవకాశం. జట్లకు ఛాన్స్ లేదు. వీటిని అనుసరించే రష్యా క్రీడాకారులకు ఐఓసీ ఆహ్వానాలు పంపింది. అయితే వందల మంది రష్యా అథ్లెట్లు దేశం వైపు నిలిచి స్వచ్ఛందంగానే ఒలింపిక్స్‌ను బహిష్కరించారు. మెద్వెదెవ్, ఆండ్రీవా సహా ఏడుగురు టెన్నిస్ క్రీడాకారులు, ఇంకో 8 మంది ఇతర క్రీడల అథ్లెట్లు మాత్రం ఈ షరతులకు లోబడి ఒలింపిక్స్ బరిలో నిలిచారు. వీరిపై స్వదేశంలో దేశ ద్రోహులుగా ముద్ర పడింది. రష్యాలో ఏ టీవీ ఛానెల్ కూడా ఒలింపిక్స్‌ను ప్రసారం చేయట్లేదు. దీంతో పారిస్‌లో పోటీ పడే రష్యా అథ్లెట్లు అనాథల్లా మారినట్లయింది.

# దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం తిరోగమన దిశలో సాగుతున్నది.



హైదరాబాద్ : గత మూడు నెలలుగా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో భూముల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయని, ఏప్రిల్-జూన్ త్రైమాసికం (క్యూ-2)లో మొత్తంగా 325 ఎకరాలకు సంబంధించిన 25 లావాదేవీలు మాత్రమే జరిగాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' తన తాజా నివేదికలో వెల్లడించింది. గత మూడు నెలలుగా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో భూముల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయని, ఏప్రిల్-జూన్ త్రైమాసికం (క్యూ-2)లో మొత్తంగా 325 ఎకరాలకు సంబంధించిన 25 లావాదేవీలు మాత్రమే జరిగాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'అనరాక్' తన తాజా నివేదికలో వెల్లడించింది. ధరల పెరుగుదల, సార్వత్రిక ఎన్నికలే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నది. నిరుడు ఇదే సమయంలో దేశవ్యాప్తంగా 721 ఎకరాలకు సంబంధించిన 29 లావాదేవీలు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుతం లావాదేవీల సంఖ్యలో బెంగళూరు అగ్రగామిగా నిలిచిందని, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య ఆ నగరంలో 114 ఎకరాలకు సంబంధించిన 9 వేర్వేరు లావాదేవీలు జరిగాయని 'అనరాక్' గ్రూప్ రీజినల్ డైరెక్టర్, రిసెర్చ్ అండ్ అడ్వైజరీ హెడ్ ప్రశాంత్ థాకూర్ వెల్లడించారు. ఇదే సమయంలో గుర్గావ్‌లో 7 లావాదేవీల ద్వారా 77.5 ఎకరాలు, ముంబైలో 2 లావాదేవీల ద్వారా 4.52 ఎకరాలు, హైదరాబాద్‌లో 1 లావాదేవీ ద్వారా 48 ఎకరాలు, పుణెలో 2 లావాదేవీల ద్వారా 27.5 ఎకరాలు, చెన్నైలో 1 లావాదేవీ ద్వారా 27 ఎకరాలు, థానేలో 2 లావాదేవీల ద్వారా 24.95 ఎకరాలు, అహ్మదాబాద్‌లో 1 లావాదేవీ ద్వారా కేవలం 1.37 ఎకరాల విక్రయాలు జరిగినట్టు వివరించారు.

# కవితతో కేటీఆర్ ములాఖత్.

-అనారోగ్యంతో బాధపడుతున్న చెల్లెల్ని చూసి కేటీఆర్ భావోద్వేగం

-కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ ఆగస్టు 5కు వాయిదా



న్యూఢిల్లీ, : తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. సోమవారం ఉదయం జైలుకు వెళ్లి కవితతో ములాఖత్ అయ్యారు. కవిత వారం, పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత మంగళవారం ఆమె అస్వస్థతకు గురికావడంతో జైలు వైద్యుల సూచనల మేరకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ హాస్పిటల్‌కు తరలించి వైద్య చికిత్స అందించారు. అనంతరం కోర్టు అనుమతితో కవితకు జైలు అధికారులు శుక్రవారం ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు చేయించారు. ఈ నేపథ్యంలో ఆమెను పరామర్శించేందుకు ఆదివారమే కేటీఆర్ ఢిల్లీ వచ్చారు. న్యాయ నిపుణులతో చర్చించామని, తప్పకుండా బెయిల్ వస్తుందని ధైర్యం చెప్పినట్టు తెలిసింది. ఆమెను చూసి కేటీఆర్ భావోద్వేగానికి గురైనట్టు తెలిసింది. ఆమె తన ఆరోగ్య, మానసిక పరిస్థితి గురించి వివరించినట్టు సమాచారం. ఆమె బెయిల్ పిటిషన్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు ఆగస్టు 5కు వాయిదా వేసింది. ఆమెతో పాటు మరో నలుగురి ప్రమేయంపై సీబీఐ అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్టు ప్రకటించింది. 26న విచారణ చేపడతామని తెలిపింది.

### పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్!

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించే పనిలో ఉంది. ఈ విషయమై కేటీఆర్ రెండు రోజులుగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు పిరాయింపులపై హైకోర్టులో దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు వేచిచూడాలా? లేక ముందే సుప్రీంకోర్టును ఆశ్రయించాలా అనే అంశాలపై చర్చిస్తున్నారు. న్యాయవాదులు సూచిస్తే రెండుమూడు రోజుల్లో బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని యోచిస్తున్నారు.

# ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

## సూడాన్‌లో మహిళల దుస్థితి



అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది. ఆఫ్రికా దేశమైన సూడాన్‌లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితి ఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారిపోగా.. దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది.

# జగన్ చిందులు



అమరావతి, : అసెంబ్లీ ప్రాంగణంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పోలీసు అధికారులపై రెచ్చిపోయారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల మొదటి రోజునే తన అసహనాన్ని ప్రదర్శించారు. పోలీసు అధికారిని ఏకవచనంతో, పేరు పెట్టి పిలిచి మరీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం జగన్ అధికారిక హోదా 'ఎమ్మెల్యే' మాత్రమే. ప్రతిపక్షనేత హోదా కూడా లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు మినహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల వాహనాలను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించరు. ప్రతిపక్ష నేత హోదాలేని జగన్ వాహనాన్ని సోమవారంభద్రతా సిబ్బంది అసెంబ్లీ నాలుగో నంబరు గేటు వద్ద నిలిపివేశారు. ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి జగన్ నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులతో ప్రదర్శనగా వెళుతుండగా అడ్డుకున్నారు. వాటికి అనుమతి లేదని స్వాధీనం చేసుకున్నారు. ప్లకార్డులను, పేపర్లను లాగేసుకున్నారు. దీంతో జగన్ ఆగ్రహంతో ఊగిపోయారు. ప్లకార్డులు చించే అధికారం ఎవరిచ్చారని భద్రతా సిబ్బందిని నిలదీశారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు అధికారి చొక్కాకు ఉన్న నేమ్‌ప్లేట్‌ను చూస్తూ.. 'మధుసూదనరావ్! గుర్తుపెట్టుకో.. ఎల్లకాలం ఇలాగే ఉండదు' అని ఏకవచనంతో హెచ్చరించారు. అనంతరం తన వాళ్లతో కలిసి సభలోకి వెళ్లారు. గవర్నర్ ప్రసంగం ముగియకముందే జగన్ బయటకు వచ్చేశారు. మండలిలో వైసీపీ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గదిలోకి వెళ్లి కూర్చున్నారు. గవర్నర్ ప్రసంగం ముగిసి.. వెళ్లిపోయాక జగన్ బయటకు వచ్చారు. ఈలోపు.. అసెంబ్లీ ప్రాంగణంలోకి జగన్ వాహనాన్ని రప్పించే విషయమై భద్రతా సిబ్బంది శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌ను సంప్రదించారు. ఆయన మాజీ సీఎం కాబట్టి వాహనాన్ని అనుమతించాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. లోపలిదాకా వాహనం రావడంతో... జగన్ అందులో కూర్చుని వెళ్లిపోయారు.

ఆయన పేరు మధుసూదన్‌రావు కాదు

అసెంబ్లీ గేటు ముందు పోలీసు అధికారికి జగన్ వార్నింగ్ ఇవ్వడం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. మధుసూదనరావు అని జగన్ సంబోధించిన పోలీసు అధికారి పేరు సుధాకరరావు. తననూ, తన వెంట వస్తున్న ఎమ్మెల్యేలను అడ్డుకున్నారన్న ఆవేశంతో సుధాకరరావును మధుసూదనరావుగా పేర్కొంటూ వార్నింగ్ ఇచ్చారు. 'పేపర్లు గుంజుకొని మీ ఇష్టం వచ్చినట్లుగా చేసే అధికారం ఎవరిచ్చారు? మధుసూదనరావ్! గుర్తుపెట్టుకో.. ఎల్లకాలం ఇలాగే ఉండదు' అని హెచ్చరించారు. 'మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. నీ టోపీపై ఉన్న సింహాలకు అర్థమేంటో తెలుసా? అధికారంలో ఉన్నవారికి సెల్యూట్ కొట్టడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మీరు ఉన్నారు గుర్తు పెట్టుకోండి' అని జగన్ ఊగిపోయారు.

# బాసర ట్రిపుల్-ఐటీకి గంజాయి బెడద

-నాందేడ్ నుంచి యథేచ్ఛగా సరఫరా

-జాబితాలో గురునానక్, కలనరీ, సీబీఐటీ..

-ఇండస్, జోగిపేట జేఎన్‌టీయూ కాలేజీలు

-పట్టుబడ్డ వారిలో ఉస్మానియా వైద్యులు

-వారిపై చర్యలకు ఎంసీఐకి లేఖలు

-టీజీ న్యాబ్ చీఫ్ సందీప్ శాండిల్య



హైదరాబాద్, : రాష్ట్రంలోని ప్రముఖ కాలేజీలు డ్రగ్స్‌కు అడ్డాగా మారుతున్నాయి. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్నారు. హైదరాబాద్‌తోపాటు.. పలు జిల్లాల్లో ఈ పరిస్థితి నెలకొంది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్) వరుస దాడుల్లో విస్తుబోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో.. ఇకపై కార్పొరేట్, ప్రముఖ స్కూళ్లలోనూ డ్రగ్స్‌ను పసిగట్టే శునకాలతో తనిఖీ చేయాలని నిర్ణయించినట్లు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని రోజులుగా టెక్నికల్/హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఇతర మార్గాల్లో సమాచారం సేకరించి, పలు కాలేజీలు, పబ్బులు, ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేసినట్లు ఆయన వివరించారు. "ఇంత కాలం డ్రగ్స్ దొరికిన కాలేజీల పేర్లను గోప్యంగా పెట్టాం. కాలేజీల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ(ఏడీసీ)లను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ వస్తున్నాం. టీజీ న్యాబ్ ఏర్పాటై ఏడాది కావొస్తున్నా.. కాలేజీల యాజమాన్యాల్లో దిద్దుబాటు చర్యలు లేకపోవడంతో వాటి పేర్లను బయట పెడుతున్నాం" అని ఆయన వెల్లడించారు. సింబయోసిస్ కాలేజీల్లో 25 మంది విద్యార్థులు డ్రగ్స్, గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, తల్లిదండ్రులకు సమాచారం అందజేశామని సందీప్ శాండిల్య వివరించారు. "గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో 15 మంది విద్యార్థులు, కుందన్‌బాగ్‌లోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియాలో నలుగురు, చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)లో ఒక విద్యార్థికి డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చింది. బాసర ట్రిపుల్-ఐటీలో కొందరు విద్యార్థులు గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో పట్టుబడ్డారు. అయితే.. ట్రిపుల్-ఐటీకి మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి సరఫరా అవుతున్నట్లు గుర్తించి, ఆ లింకులను కట్ చేశాం. జోగిపేట జేఎన్‌టీయూలో ముగ్గురు గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో చిక్కారు. ఇండస్ స్కూల్, సీబీఐటీలో ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న జాఫర్, అహ్మద్ అనే వ్యక్తులను అరెస్టు చేశాం. ఇంతకాలం విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా కాలేజీల పేర్లను గోప్యంగా పెట్టాం" అని ఆయన వెల్లడించారు. కాగా.. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఆరుగురు వైద్యులు కూడా మాదకద్రవ్యాలను సేవిస్తూ పట్టుబడ్డారని, వారిపై తదుపరి చర్యల కోసం భారత వైద్య మండలి(ఎంసీఐ)కి లేఖ రాసినట్లు టీజీ న్యాబ్ అధికారులు తెలిపారు.

# కృష్ణా నది పొడవునా కొనసాగుతున్న వరద ప్రవాహం

హైదరాబాద్: పరీవాహక ప్రాంతం(బేసిన్)లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానది జలకళ సంతరించుకుంది. ప్రధాన పాయతోపాటు ఉప నదులు కూడా పరవళ్లు తొక్కుతున్నాయి. ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లు ఇప్పటికే నిండుకుండలా మారడంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తున్నారు. ఆ వరద అంతా జూరాలకు వస్తుండగా.. 37 గేట్లు ఎత్తేసి నీటిని విడుదల చేస్తున్నారు. అలా కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతోంది. మరోవైపు కృష్ణా ప్రధాన ఉప నది తుంగభద్రలో వరద ఉధృతి పెరిగింది. తుంగభద్ర డ్యామ్ నిండుకుండలా మారింది. ఎగువ నుంచి మరింత వరద వస్తుండటంతో.. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు గేట్లు ఎత్తి నీటిని వదలడం ప్రారంభించారు. నీటి విడుదలను క్రమేణా పెంచుతామని, నదీ తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జల వనరుల శాఖ అధికారులకు తుంగభద్ర బోర్డు సమాచారం ఇచ్చింది. తుంగభద్ర డ్యామ్ నుంచి విడుదలవుతున్న నీళ్లు సుంకేశుల బరాజ్ మీదుగా శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతాయి. ఇటు జూరాల నుంచి, అటు సుంకేశుల నుంచి వచ్చే ప్రవాహాలతో.. శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద భారీగా పెరగనుంది.



**సాగర్ ఎడమ కాల్వ కట్టకు బుంగ**

నడిగూడెం: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురం సమీపాన సాగర్ ఎడమ కాల్వ కట్టకు ఆదివారం రాత్రి బుంగ పడింది. కట్టతోపాటు, కాల్వ లైనింగ్ కూడా కోతకు గురైంది. దీంతో అధికారులు కృష్ణానగర్, చాకిరాల వంతెనల వద్ద రాకపోకలను నిలిపివేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. బుంగపడిన చోట కంచె ఏర్పాటు చేశారు. గతంలో ఏర్పడిన చిన్న బుంగ ప్రస్తుతం పెద్దగా మారి, కట్ట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాల్వ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# నేడే కేంద్ర బడ్జెట్: నిర్మలా సీతారామన్ రికార్డు, ఆశలకు రెక్కలొచ్చేనా?




న్యూఢిల్లీ: మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ ప్రభుత్వం తొలి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతోంది. మంగళవారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. గతంతో పోలిస్తే బీజేపీకి లోక్‌సభ స్థానాలు తగ్గడం, త్వరలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బడ్జెట్‌లో జనాకర్షక నిర్ణయాలు ఉండవచ్చనే అంచనాలు ఉన్నాయి. ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య బీమా లబ్ధిదారులు, బీమా మొత్తం పెంపు, ఆదాయపు పన్ను విషయంలో ఉపశమనాలు సహా సామాజిక, సంక్షేమ వ్యయాలను పెంచే అవకాశాలున్నాయి. కొత్త పద్దులో అభివృద్ధి, సంక్షేమాల మధ్య ప్రభుత్వం సమతూకం పాటించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు, ఈ బడ్జెట్‌పై చాలా రాష్ట్రాలు ఆశలు పెట్టుకున్నాయి. ఇక, మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలైతే నిధుల కేటాయింపులపై మరిన్ని ఆశలు పెట్టుకున్నాయి. అయితే, పార్లమెంటులో ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు. నిర్మలా సీతారామన్ 2019, మే 30 నుంచి ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్నారు. ఆమె ఇప్పటి వరకు వరుసగా ఏడుసార్లు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గతంలో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా మొరార్జీ దేశాయ్ పేరు మీదున్న రికార్డును నేటితో నిర్మలా సీతారామన్ చెరిపేయనున్నారు. మరోవైపు, సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలా సీతారామన్‌పైనే ఉంది. 2020 ఫిబ్రవరి 1 బడ్జెట్‌ను బడ్జెట్ ప్రవేశపెడుతూ 2 గంటల 40 నిమిషాలు ప్రసంగించారు కాగా, మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లనున్నారు మంత్రి నిర్మలా సీతారామన్. 9.30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు పార్లమెంటుకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం 10.15 గంటలకు కేంద్ర కేబినెట్ సమావేశం కానుంది. కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీ అనంతరం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.

### ఆర్థిక సర్వే ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి


కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్? ఆర్థిక సర్వే 2023-24ను సోమవారం లోక్?సభలో ప్రవేశపెట్టారు. సర్వే వివరాలను వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను దేశ వాస్తవ జీడీపీ 6.5-7 శాతం వరకు వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. బడ్జెట్ 2024-25లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయని తెలిపారు. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినలైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపెనీలు సమర్థంగా కొనసాగుతున్నాయని ఆమె వివరించారు.

# ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం మాయం



ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం మాయం.. ఈ రోజు ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం మరియు శ్లేష్మం తొలగించుకోవటానికి కొన్ని ఇంటి చిట్కాలను తెలుసుకుందాం. ఊపిరితిత్తులలో కఫం మరియు శ్లేష్మం ఉన్నప్పుడు ఊపిరి తీసుకోవటం చాలా కష్టం అవుతుంది. దీని కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయి. మన శరీరంలోని టాక్సిన్లను బయటకు తీయడంలో ఊపిరితిత్తులు సహాయపడతాయి. మన శరీరం ఎప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే, ఊపిరితిత్తులు బాగా పనిచేయాలి. ఆక్సిజన్ ఊపిరితిత్తుల నుండి ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే శరీరంలోని ప్రతి భాగానికి చేరుకుంటుంది. కాబట్టి ఊపిరితిత్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. ప్రతి రోజు ఆవిరి పట్టాలి. ఆవిరి పట్టే నీటిలో పసుపు,తులసి ఆకులను వేయాలి. ఉదయం సమయంలో తేనె,నిమ్మరసం గంటలో రెండు సార్లు తీసుకోవాలి. శ్వాసకు సంబందించి వ్యాయామాలు చేయాలి. అలాగే రాత్రి పడుకున్నప్పుడు కాళ్ళ కింద ఎత్తు పెట్టుకోవాలి. ఇలా చేస్తే కేవలం వారంలో రోజుల్లోనే కఫం,శ్లేషం తగ్గి ఊపిరితిత్తులు శుభ్రం అవుతాయి. తులసి ఆకులలో పొటాషియం, ఐరన్, క్లోరోఫిల్, మెగ్నీషియం, కెరోటిన్ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి రోజూ 4-5 తులసి ఆకులు తినడం వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా మరియు శుభ్రంగా ఉండటానికి తులసి తీసుకోవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెప్పుతున్నారు. గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

# సబ్ కలెక్టర్ ఆఫీసులో అగ్నిప్రమాదం, సీఎం చంద్రబాబు సీరియస్,





ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి మంటలు వ్యాపించి కీలకమైన రికార్డులు కాలిపోయాయి. ఈ ఘటనను సోమవారం పరిశీలించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇది ప్రమాదం కాదని, కావాలనే కొందరు నిప్పంటించి ఉంటారనే అనుమానాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా కాల్చేశారని, దీనివెనుక పెద్ద కుట్ర ఉన్నట్లు అర్థమవుతుందని డీజీపీ ద్వారకా తిరుమలరావు అనుమానం వ్యక్తం చేశారు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి 11.24 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని 22ఏ సెక్షన్‌లో మంటలు వ్యాపించాయి. దాదాపు 25 విభాగాల్లోని రన్నింగ్ ఫైళ్లు దగ్ధమయ్యాయి. అయితే అగ్నిప్రమాదానికి కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణం అని తొలత భావించినప్పటికీ అది నిజం కాదని పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయ్యింది. ఈ ఘటనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హెలికాప్టర్‌లో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు డీజీపీ సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో, ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. చివరకు ఇది ప్రమాదం కాదని, ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన సంఘటన అని డీజీపీ ద్వారాక తిరుమలరావు తేల్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, పుంగనూరు వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన భూముల వ్యవహారాలతో ముడిపడిన ఫైళ్లు అక్కడే ఉండటం, అత్యంత కీలకమైన నిషేధిత భూముల జాబితా సెక్షన్‌లోనే మంటలు వ్యాపించడం అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు పట్టాబి ఇప్పటికే అనుమానాలు వ్యక్తం చేశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాయలంలో జరిగిన అగ్నిప్రమాదంలో కీలక ఫైళ్ల దగ్ధంపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై చంద్రబాబుఒక్కరోజులోనే మూడు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. చంద్రబాబు స్వయంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అగ్నిప్రమాదంపై ఆరా తీశారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగి అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని డీజీసీ ద్వారకా తిరుమలరావు స్వయంగా పరిశీలించిన కొన్ని గంటల్లోనే పోలీసులు అలర్ట్ అయ్యారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఆర్డీఓ హరిప్రసాద్ నివాసం ఉందని, అగ్ని ప్రమాదం జరిగిందని తెలిసినా ఆ విషయాన్ని కలెక్టర్ కు, ఉన్నతాదికారులకు సమాచరం ఇవ్వకుండా ఆర్డీఓ హరిప్రసాద్ నిర్లక్షం చెయ్యడం అనేక అనుమానాలకు దారితీస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్వయంగా మీడియాకు చెప్పారు. ఇదే సమయంలో గతంలో మదనపల్లె ఆర్డీఓగా పని చేసిన మురళి కూడా ఆదివారం మదనపల్లెలో ప్రత్యక్షం కావడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. గతంలో ఆర్డీఓగా పని చేసిన మురళి మదనపల్లె చేరుకుని ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్ ను కలిసి చర్చలు జరపడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. ప్రమాదం జరిగిన రోజు పాత ఆర్డీఓ మురళి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని పోలీసుల విచారణలో వెలుగు చూసింది. మొత్తం మీద ఆర్డీఓలు మురళి, హరిప్రసాద్ ను పోలీసు అధికారులు మదనపల్లెలోని రహస్య ప్రాంతంలో విచారణ చేస్తున్నారు.

# మీ పిల్లల చదువు సమయాన్ని నిర్ణయించండి

పిల్లలున్న ఇంట్లో ఏ సమస్య ఉండదని చెప్పండి . పిల్లలుంటే ఇల్లంతా నిండుగా ఉంటుంది కాబట్టి ఇంటి నిండా పిల్లలే ఉండాలి అని పెద్దలు చెప్పేవారు. కానీ నేటి బాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.

పిల్లలు అల్పాహారం తినకపోవడమే పెద్ద సమస్య.

## ఇది అందరి ఇంటి సమస్య.

ఇటీవల ఈ తలనొప్పితో కొన్ని సమస్యలు వచ్చాయి. మొబైల్ ఫోన్లు వాడటం, టీవీ చూడటం, వీడియో గేమ్‌లలో మునిగితేలడం వల్ల ఈ సమస్యను ఎలాగైనా తగ్గించుకోవచ్చు అనుకున్నా, అంతకంటే పెద్ద సమస్య ఉంది. పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టరు. అవును, పిల్లలు చదువుపై శ్రద్ధ చూపడం లేదన్నది తల్లిదండ్రులందరి ఫిర్యాదు, ముఖ్యంగా తల్లులది. ఇప్పుడు అధిక ఫీజులు చెల్లించి పాష్ స్కూళ్లలో పిల్లలను చేర్పిస్తున్నారు. కానీ పిల్లలు ఏంట్రా చదవడం మీద శ్రద్ధ పెట్టరు. పరీక్షల విషయానికి వస్తే పిల్లల కంటే తల్లులు ఎక్కువ ఒత్తిడికి గురవుతారు. అయితే పిల్లలు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలంటే ఏం చేయాలి? వారు చదువుపై మరింత శ్రద్ధ పెట్టాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం.

## మీరు పిల్లల చదువులో నిమగ్నమై ఉంటారు

పిల్లలకు చదువులో పెద్దగా ప్రమేయం ఉండదు. ఆసక్తి లేదు అంటే మీరు కూడా వారి చదువులో పాలుపంచుకోవాలి. వారు చదవడానికి కూర్చున్నప్పుడు, మీరు కూడా చదవాలి. అతని పుస్తకం చదవడం అలవాటు చేసుకోండి. మీరు చదివి వాటిని అర్థం చేసుకోవడానికి పని చేయండి.

రీడింగ్‌ల మధ్య విరామం తీసుకునేలా మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకోండి

పిల్లలు చదువుకునేటప్పుడు విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించండి. విరామం తీసుకోకుండా చదువుపై ఎక్కువగా దృష్టి సారిస్తే వారిలో ఆసక్తి తగ్గిపోవచ్చు. విరామం తీసుకోవడం ద్వారా, వారు మళ్లీ ఉత్సాహంతో చదవడంపై దృష్టి పెట్టవచ్చు. పిల్లలు రోజంతా చదవలేరు, కాబట్టి వారు ఏమి చదవాలనుకుంటున్నారో మీరు నిర్ణయించుకోవాలి, ఇది క్షణంలో చదవడం కాదు. బదులుగా ప్రతిరోజూ ఒకసారి చదవాలి. ఆ సమయం ఏమిటో నిర్ణయించుకోండి. ఈ సమయంలో తప్ప ఇతర సమయాల్లో చదవమని ఒత్తిడి చేయవద్దు.

## వారు చదవడానికి ఏమి అవసరమో తెలుసుకోండి

మీ పిల్లలు చదవడానికి ఎక్కువ సమయం కేటాయించకపోతే, వారు ఏదో కోల్పోయినట్లు వారు భావిస్తారు. వారి చదువుకు అనుబంధంగా ఏవైనా అవసరమైన మెటీరియల్స్ అవసరమైతే, వారికి ఇవ్వండి. అంటే చదవడానికి కూర్చోండి, వాళ్లకి టేబుల్, కుర్చీ వగైరా ఇచ్చి, చదివే వాతావరణాన్ని కల్పించాలి.

పిల్లలతో స్నేహంగా ఉండండి

మీరు పిల్లలతో స్నేహంగా ఉంటే, వారు మిమ్మల్ని అధిగమించలేరు. దానికితోడు భయపెట్టి, భయపెట్టి చదువుకోమని చెప్పే పరిస్థితి లేదు. కాబట్టి మీరు కూడా గురువుగా భావించి వారిని కొట్టి బోధించకండి, స్నేహితులుగా వారితో ఉంటూ వారు నేర్చుకోవలసిన వాటిని వారికి వివరించండి.

# తల్లిదండ్రులకు శుభవార్త.. పిల్లల కోసం కొత్త పథకం..!

బడ్జెట్ 2024-25లో తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తమ పిల్లల భవిష్యత్‌పై చింత లేకుండా ఉండేందుకు సరికొత్త పథకం ప్రకటించింది. పిల్లవాడు వాత్సల్య పేరుతో మైనర్ల కోసం జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. మైనర్ పిల్లలు పెద్దవారైన తరువాత అంటే 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ ప్లాన్ సాధారణ కి మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పెన్షన్ ప్లాన్‌ను ముందుగానే తీసుకోవచ్చు. వాత్సల్య పథకం.. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి సహకరిస్తుంది.

వాత్సల్య అంటే ఏమిటి?

వాత్సల్య అనేది మైనర్ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం. ఈ పథకంలో తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్ సురక్షితంగా ఉండేందుకు ఇప్పటి నుంచే పెట్టుబడి పెట్టొచ్చు. పిల్లలకి 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ పథకం సాధారణ కి మారుతుంది. ఈ పథకం కాల వ్యవధి ముగిసిన తరువాత వారికి ప్రతి నెల పెన్షన్ అందుతుంది. ప్రజలు తమ పదవీ విరమణ తరువాత.. ఆర్థిక అవసరాలను చూసుకోవడానికి పెన్షన్ రూపంలో ఆదాయం పొందడానికి కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా పదవీ విరమణ అనంతరం నెలవారీ పెన్షన్‌ను అందుకోవచ్చు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం - 2013 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఎన్‌పీఎస్ పథకంలో చేరాలంటే.. భారతదేశ పౌరులై ఉండాలి. నాన్ రెసిడెంట్ అయినా.. ఓవర్సీస్ సిటిజన్ అయినా.. ఇండియన్ మెంబర్షిఫ్ ఉంటే.. ఎన్‌పీఎస్ అకౌంట తెరువొచ్చు. ఇక 18 నుంచి 70 ఏళ్ల వయస్సు మధ్య ఉండాలి. ద్వారా ఆన్‌లైన్‌లో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.




# ఏపీకి బడ్జెట్‌లో కేటాయింపులపై సంతృప్తి

ఆంధ్రప్రదేశ్కు బడ్జెట్లో ప్రాధాన్యం దక్కింది. అమరావతికి రూ. పదిహేను వేల కోట్లు ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. పోలవరానికి పెట్టే ప్రతి ఖర్చు నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు కాబట్టి బడ్జెట్ లో ప్రత్యేకంగా ఎంత మొత్తం అని చెప్పలేదు. ఇంకా ఏపీకి పారిశ్రామిక కారిడార్లు కూడా ప్రకటించారు. ఈ కేటాయింపులపై టీడీపీ నేతలు సంతృప్తి ప్రకటించారు. అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. కేంద్ర బడ్జెట్లో ఏపీకి ప్రత్యేక సాయం ప్రకటించడంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సంతృప్తి వెలిబుచ్చారు. ఏపీ ఆశించినవన్నీ కేంద్ర బడ్జెట్లో పొందుపరిచారన్నారు. అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇవ్వడంతో రాజధాని పనులను పరుగులు పెడతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేంద్రం మరోసారి స్పష్టంగా హామీ ఇవ్వడం .. ఆగిపోయిన వెనుకబడిన ప్రాంతాలకు నిధులిస్తామని చెప్పడం రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతుందని విశ్లేషించారు. ఏ ఏపీలో పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వడం వల్ల పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు పుంజుకునేలా కేంద్ర బడ్జెట్ లఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా కేటాయింపులు చేశారనితాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతోషం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలుతెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించారని దీని వల్ల అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రేదశ్ కు కేంద్రం ప్రత్యేక సాయం చేయడంపై జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి ( సంతోషం వ్యక్తం చేశారు. జనసేన తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన జారీ చచ్చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇస్తామని ప్రకటించారని.. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని .. ..దేశానికి ఆహార భద్రత కల్పించాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని కేంద్ర మంత్రి చెప్పారని గుర్తు చేశారు. ఇవన్నీ ఏపీకి ఎంతో మేలు చేస్తాయన్నారు.



# రుణ మాఫీ అమలు ప్రక్రియలో తాజాగా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంటరుణాల మాఫీ ప్రక్రియలో రైతుల సందేహాలను నివృత్తి చేసే వ్యవస్థ లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. రుణమాఫీ పొందిన రైతుల జాబితా తప్ప వ్యవసాయ శాఖ వద్ద మరే సమాచారం లేదు. వ్యవసాయశాఖను భాగస్వామిగా చేసిన ప్రభుత్వం... వ్యవసాయాధికారి (ఏవో), వ్యవసాయ విస్తీర్ణ అధికారి(ఏఈవో)లకు లాగిన్ ఇచ్చింది. రైతులు తమ క్లస్టర్ ఏఈవో లేదా మండల వ్యవసాయాధికారిని కలిసి ఆధార్ నంబర్ చెబితే రుణం మాఫీ అయ్యిందా ? లేదా? అనే వివరాలను మాత్రం అందించే ఏర్పాట్లు చేశారు. ఒక వేళ రుణం మాఫీ కాని పక్షంలో ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే సమాచారం మాత్రం వ్యవసాయ శాఖ వద్ద లేదు. గతంలోనూ రుణమాఫీ కానివారి కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినా అది పూర్తిస్థాయిలో పనిచేయక పోవడంతో అనేక మందికి అర్హత ఉన్నా, రుణమాఫీ ఫలాలు దక్కలేదు. జిల్లాలో తొలి విడతలో రూ.లక్ష వరకు పంట రుణం మాఫీ చేయగా... 44,469 మందికి రూ.228 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రెండో విడతలో రూ.1.50లక్షల వరకు, చివరి దశలో రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, తొలి విడతలోనే రూ.లక్ష వరకు బకాయి ఉన్న అనేక మందికి పంట రుణాలు మాఫీకానట్లు తెలుస్తోంది. తమకు రూ.లక్ష లోపు రుణం ఉన్నా... జాబితాలో తమ పేర్లు లేవని కొంత మంది రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయానికి, బ్యాంకులకు వెళ్లి ఫిర్యాదు చేసినా ఎక్కడ కూడా సరైన సమాధానం దొరకడం లేదు. బ్యాంకుల నుంచి ప్రభుత్వం నేరుగా రైతుల వివరాలు, వారి బాకీ సమాచారాన్ని మాత్రమే సేకరించింది. రేషన్ కార్డును ఒకే కుటుంబంలోని రైతులు లబ్ధి పొందుతున్నారా లేదా అని ప్రామాణికంగా తీసుకున్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటే వారి కుటుంబం మొత్తానికి రూ.2 లక్షల వరకు మాఫీ వర్తించాలి. కానీ ఒక్కరే కుటుంబ సభ్యుని పేరు జాబితాలో రావడం ఇతరుల పేర్లు లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




# శ్రావణ మాసంలో కొన్ని వింత సంప్రదాయాలు అద్భుతం

నేడు భారతదేశం భిన్నత్వంతో నిండిన దేశం. అనేక సమాజాలలో వివిధ ఆచారాలు ఉన్నాయి. ఇప్పుడు ఉత్తరాదిలో శ్రావణ మాసంలో హిందూ మతానికి చెందిన వారు అనేక జటాపాలు చేస్తారు. ఈ మాసంలో సాత్విక ఆహారం తీసుకుంటారు. చాలా ఆచారాలు కూడా చాలా విచిత్రంగా ఉంటాయి. శ్రావణ సమయంలో, భారతదేశంలోని ఒక గ్రామంలో మహిళలు ఐదు రోజులు బట్టలు ధరించరు. ఇంతమంది మహిళలు ఇలా చేయడానికి కారణం కూడా కాస్త విచిత్రమే. ఈ ఊరిలో మగవాళ్ళకి వేరే నియమాలు ఏమైనా ఉన్నాయా? చూద్దా హిమాచల్ ప్రదేశ్‌లోని మణికర్ణ లోయలోని ఓ గ్రామంలో ఓ వింత ఆచారం ఉంది. పిని అనే గ్రామం వేల ఏళ్లుగా ఓ వింత సంప్రదాయాన్ని అనుసరిస్తోంది. శ్రావణ మాసంలో ఐదు రోజులు గ్రామ మహిళలు దుస్తులు ధరించరు. అందువల్ల, ఐదు రోజుల పాటు ఈ గ్రామంలోకి బయటి వ్యక్తులు ప్రవేశించడం నిషేధించబడింది.

మహిళలు ఇలా ఎందుకు ప్రవర్తిస్తారు?

హిమాచల్ ప్రదేశ్‌లోని ఈ గ్రామ చరిత్ర చాలా పురాతనమైనది. కాబట్టి ఇక్కడి సంప్రదాయం విశిష్టమైనది. ఈ గ్రామంలోని మహిళలు శ్రావణ మాసంలో ఐదు రోజులు దుస్తులు ధరించరు. బట్టలు ధరించకుండా ఉండే ఈ సంప్రదాయం ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించింది. ఈ సంప్రదాయం వెనుక ఒక చరిత్ర ఉంది. ఒకప్పుడు ఈ గ్రామంలో దెయ్యాలు విజృంభించాయి. దీంతో గ్రామస్తుల జీవనం హరాంగా మారింది. రాక్షసులు విధ్వంసం ప్రారంభించినప్పుడు. ఆ సమయంలో చివరకు 'లహుల ఘోండ్' అనే దేవత వచ్చి రాక్షసులను చంపి గ్రామస్తులను రక్షించాడు. ఈ దెయ్యాలు ఊరిలోకి వచ్చినప్పుడు ముందుగా సమ్మోహనంగా కూర్చున్న స్త్రీలను ఎత్తుకుపోయేవారు. ఈ కారణాల వల్ల నేటికీ ఈ గ్రామంలో మహిళలు దుస్తులు ధరించడం లేదు. పిని గ్రామంలో ఇప్పటికీ ఈ సంప్రదాయం కొనసాగుతోంది. అయితే ఈ సంప్రదాయాన్ని స్వచ్ఛందంగా పాటించే మహిళలు శ్రావణ మాసంలో ఐదు రోజులూ ఉన్నితో చేసిన గుడ్డను శరీరానికి చుట్టుకుంటారు. సంప్రదాయం ప్రకారం ఈ మహిళలు ఐదు రోజుల పాటు ఇంటి నుంచి బయటకు రారు. ముఖ్యంగా వివాహిత స్త్రీలు ఈ సంప్రదాయాన్ని ఆచరిస్తున్నారు.



పురుషులకు నియమాలు ఏమిటి?

ఈ ఊరిలో ఆడవాళ్ళకే కాదు మగవాళ్ళకి కూడా నియమాలు ఉంటాయి. ఈ కాలంలో పురుషులు మద్యం మరియు మాంసం తినడం నిషేధించబడింది. ఈ ఐదు రోజులూ ఈ వ్రతాన్ని తప్పక పాటించాలి. ఈ ఐదు రోజులు భార్యాభర్తలు ఒకరినొకరు చూసుకుని నవ్వుకోరు. మీరు టూరిజం చేయాలనుకుంటే, మీరు గ్రామానికి వెళ్ళవచ్చు. అయితే ఈ ఐదు రోజుల్లో ఈ గ్రామంలోకి ఎవరినీ అనుమతించరు. గ్రామస్తులు ఈ ఐదు రోజుల ఉపవాసాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. మరియు ఈ రోజులు పండుగల వలె జరుపుకుంటారు. ఐదు రోజుల పాటు బయటి వ్యక్తులను ఈ గ్రామంలోకి రానివ్వరు.

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభం..

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రారంభమైంది. తెలంగాణ భవన్లో జరుగుతున్న ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు, పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేయనున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ సమస్యలు, రుణమాఫీ తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ప్రభుత్వం ముందు ఉంచనుంది బీఆర్ఎస్ పార్టీ. దాదాపు 10 కీలకమైన అంశాలను చర్చించడానికి పట్టుబట్టాలని ఒత్తిడి తీసుకురానున్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నది. ప్రతిపక్షంలో ఉండగా ఆయా వర్గాలను మభ్యపెట్టి, అధికారంలోకి రాగానే అన్నింటినీ అమలు చేస్తామని అలవికాని హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేస్తున్న కాంగ్రెస్పై తీరును ఎండగట్టాలని నిర్ణయించింది.

## గంజాయి మత్తుకి బానిసైన యువత



హైదరాబాద్ : ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో చాలా చోట్ల మాదకద్రవ్యలకు సంబంధించిన అనేక విషయాలను మనం చూస్తూనే ఉన్నాము. ఇకపోతే ఈ మధ్యకాలంలో మత్తు పదార్థాలను కొందరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తూ వారి జీవితాలను సూన్యంలోకి నెట్టేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 100కు పైగా ప్రైవేట్ హాస్టల్స్ కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. టీ స్టాల్ వద్ద గంజాయి అమ్ముతున్నట్లుగా మాకు తెలిసిందని ఏసిపి కెవిపి రాజు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ హాస్టల్లో పైన రైడ్ చేశామని., గల్లికొక్కటిగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ హాస్టల్లో ఇలాంటి కార్యక్రమాలు సాగుతున్నట్లు ఆయన అన్నారు. ఇకపోతే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రవేట్ హాస్టల్ లో విద్యార్థుల వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న 6 మంది విద్యార్థులను పట్టుకొని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విక్రయిస్తున్న టీ షాప్ యజమానులకు ఇది ఎక్కడ నుండి వస్తుందని త్వరలో గుర్తిస్తామని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నీట్ లీకేజీపై దద్దరిల్లిన పార్లమెంట్

- లోపభూయిష్టంగా పరీక్షల వ్యవస్థ

- విద్యార్థుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకోలేకపోతోంది : రాహుల్ గాంధీ

- సుపరిపాలనకు ఈ బడ్జెట్ కీలకం

- ప్రతిపక్షం సభను సాగనివ్వట్లేదు : ప్రధాని మోడీ

- తొలిరోజే వాడీవేడిగా సభ



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజే నీట్ పేపర్ లీకేజీ అంశంపై పార్లమెంట్ దద్దరిల్లింది. లోక్సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ నీట్ పేపర్ లీక్తో పాటు యూజీసీ నెట్, సీయూ నెట్ వంటి అనేక పరీక్షల అవకతవకలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇవ్వగా సంతృప్తి చెందని ప్రతిపక్షాలు నినాదాలతో హోరెత్తించాయి. సోమవారం లోక్సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ నీట్ 2024 ప్రశ్నాపత్రాల లీకేజీ మన విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల్లో తీవ్ర సమస్యని, నీట్ ఒక్కటే కాక అన్ని కీలక పరీక్షల్లో ఇదే తంతు జరుగుతోందని విమర్శించారు. పరీక్షా విధానంలో తప్పులు జరిగాయని అన్నారు. విద్యాశాఖ మంత్రి సమస్యను అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పనితీరు సమీక్షించుకోవడం మాని విమర్శిస్తే నిందిస్తున్నారని అన్నారు. దేశంలోని విద్యార్థులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. మన పరీక్షల వ్యవస్థ లోపభూయిష్టంగా తయారైందనే ఆందోళన దేశవ్యాప్తంగా నెలకొందని అన్నారు. విద్యా వ్యవస్థ అంతా మోసపూరితమని లక్షలాది విద్యార్థులు భావిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నులు డబ్బు చెల్లించి దేశ పరీక్షల వ్యవస్థను కొనుగోలు చేయవచ్చని విద్యార్థులు నమ్ముతున్నారని చెప్పారు. విద్యార్థుల్లో నెలకొన్న భావనే విపక్షం కూడా కలిగి ఉందని రాహుల్ వివరించారు. ఈ వ్యవహారంపై రోజంతా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ఈ అంశంపై తమకు పూర్తి అవగాహన ఉందని, అనవసరంగా లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, తనకు సభలో రాహుల్ సర్టిఫికెట్ అవసరం లేదని, ప్రజలు తమపై విశ్వాసంతో అధికారం అప్పగించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రకటన దురదృష్టకరమని తెలిపారు. రిమోట్గా ప్రభుత్వాన్ని నడిపే వారు ప్రకటనలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వ్యవస్థను మెరుగుపరచడానికి సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు. తన పర్యవేక్షణలో ఎక్కడా ప్రశ్నాపత్రాలు లీక్ కాలేదని తెలిపారు. గత ఏడేండ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవని, ఎ స్టీఏ ఇప్పటి వరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. ఎస్పీ అధినేత అఖిలేశ్యాదవ్ మాట్లాడుతూ పేపర్ లీకేజీల విషయంలో ఈ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కొన్ని సెంటర్లలో 2 వేల మందికిపైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ ఏడేండ్లలో 70 సార్లు పేపర్ లీకైందని, నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ 'విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి ఉండాల్సింది. ఆయన సుప్రీంకోర్టు, ప్రధాని మోడీ గురించి మాట్లాడారు. అయితే దీనిపై ఏం చేస్తున్నారో చెప్పలేకపోయారు. నీట్ చాలా గొప్పది. యువతకు సంబంధించిన ముఖ్యమైన సమస్యపై మేము ఎప్పటినుంచో పార్లమెంట్లో చర్చించాలని కోరుతున్నాం. ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉంటాం' అని అన్నారు.

## పోలవరానికి రూ.12,157 వేల కోట్లివ్వండి

- ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులు చెల్లించండి- నవంబర్ నుంచి పనులు ప్రారంభం

- పోలవరం సందర్శనకు రండి

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్కు రాష్ట్ర మంత్రి రామానాయుడు వినతి

పోలవరానికి రావాల్సిన రూ.12,157 వేల కోట్లు ఇవ్వాలని, అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులు చెల్లించాలని రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, టీడీపీ ఎంపీలతో కలిసి రాష్ట్ర మంత్రి రామానాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర మంత్రిని పోలవరం సందర్శనకు రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. 2019-24 మధ్య 2 శాతం మాత్రమే పోలవరం పనులు జరిగాయని, 20-30 శాతం పనులు వెనక్కి వెళ్లాయని విమర్శించారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, కొత్త టెండర్లు, ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై చర్చించినట్టు తెలిపారు. నవంబర్ నుంచి పనులు ప్రారంభిస్తామని, డిజైన్లు పూర్తి, ప్రాజెక్టు పనులు పూర్తిపై దృష్టి సారించాలని కోరినట్లు చెప్పారు. త్వరితగతిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులివ్వాలని, కేంద్ర సహకారం అందించాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టు చంద్రబాబు హయాంలోనే పూర్తయ్యేందుకు సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపినట్టు చెప్పారు. ప్రధాని మోడీ సహకారంతో పోలవరం సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు వెళ్తామని, పోలవరానికి రావాల్సిన రూ.12,157 వేల కోట్లు త్వరగా ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. ఇందులో రూ. 8 వేల కోట్లు పునరావాసానికి ఖర్చు చేయాల్సి ఉందని అన్నారు.

పోలవరం పరిస్థితిని కేంద్ర మంత్రికి వివరించాం : కె.రామ్మోహన్ నాయుడు

పోలవరం పరిస్థితిని కేంద్ర మంత్రికి వివరించామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తయ్యాయని, జగన్ వచ్చిన తరువాత 20 శాతం పనులు వెనక్కి వెళ్లాయని తెలిపారు. మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ జగన్ అభివృద్ధి నిరోధకుడని,

## కొనేదెలా..?.తినేదెలా..?

- మండుతున్న కూరగాయల ధరలు- దిగుబడి లేక పెరిగిన రేటు -మల్హార్ రావు : కూరగాయల ధరల మండుతున్నాయి. సామాన్యుడు, మధ్య తరగతి ప్రజల బడ్జెట్కు ఇది మించిపోతోంది. ఏది ముట్టుకున్నా రూ.80-100లు పలుకుతోంది. ఇక ఏం తింటాం.. ఏం కొంటామని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేజీ కొనేవారు పావు కిలోతో సర్దుకుంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో వర్షాల వల్ల అక్కడ దిగుబడి తగ్గింది..సరుకు దిగుమతి కూడా తక్కువగా వచ్చిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఉల్లి ఘాటెక్కింది.. వెల్లుల్లి వం టింటి లోపలికి రానని లొల్లి చేస్తుంది. టమాటా వండకుండానే కుతకుత మంటుంది. ఏ కూరగా యాలు కొనాలన్నా రూ.100 తక్కువ పలకడం లేదు. కిలో కొనే వారు పావు కిలోతోనే సరిపెట్టు కుంటున్నారు. రూ. 500తో మార్కెట్కు వెళ్లితే సంచి నిండడంలేదు. నిరుపేదలు కూరగాయలు కొనలేక పప్పుచారుతోనే సరిపెట్టుకుంటున్నారు. మండలంలోని కొండంపేట, కుంభంపల్లి ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రతి సంవ త్సరం సుమారు 20 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేసేవారు.కోతలు బెడదతో కూరగాయల సాగు తగ్గించారు. మంథని,పెద్దపల్లి,గోదావరిఖని తదితర పట్టణాల నుంచి రోజూ కూరగాయలు వస్తుంటాయి. వర్షాల ప్రభావం వల్ల దిగుబడి లేక ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి తగ్గడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏదీ కొనలన్నా కిలో రూ. 100 తక్కువ పలకడంలేదు.వ్యాపారులు టమాటా, బెండకాయ, చిక్కుడు, గోరు చిక్కుడుతో పాటు ఆకు కూరలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి క్యాబేజీ, కాలీ ఫ్లవర్, ఉల్లిగడ్డ, వెల్లుల్లి, క్యారెట్, బీట్రూట్, బీర కాయ, టమాటా పట్టణ మార్కెట్ కు వస్తుంటాయి. వానాకాలం ప్రారంభలో వర్షాలు లేవు. ప్రస్తుతం విపరీతమైన వానలు కురుస్తుండటం వల్ల పంట దిగుబడి పడిపోయింది. రైతులు నష్టపోగా ప్రజలపై అధికభారమవుతుంది.కూరగాయలు కిలో రూ.100 తక్కువ పలకడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 240, అల్లం రూ.150 పలు కుతోంది. మొన్నటి వరకు అందుబాటు ధరలో ఉన్న ఉల్లి ప్రస్తుతం పెరిగింది. బిన్నీస్, బీరకాయ, క్యాప్సికం, చిక్కుడు తదితర కూరగాయలు కిలో రూ.80 తక్కువ పలకడంలేదు. టమాటా ధరలు దిగిరావడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో టమాటా కిలో రూ. 80 పలుకుతుంది. పచ్చి మిర్చి కిలో రూ. 120 వరకు పలుకుతుంది.కొనేదెలా..?.తినేదెలా..? మండుతున్న కూరగాయల ధరలు- దిగుబడి లేక పెరిగిన రేట్లునవతెలంగాణ-మల్హార్ రావు : కూరగాయల ధరల మండుతున్నాయి.సామాన్యుడు, మధ్య తరగతి ప్రజల బడ్జెట్కు ఇది మించిపోతోంది. ఏది ముట్టుకున్నా రూ.80-100లు పలుకుతోంది. ఇక ఏం తింటాం.. ఏం కొంటామని జనం అసహనం వ్యక్తం



చేస్తున్నారు. కేజీ కొనేవారు పావు కిలోతో సర్దుకుంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో వర్షాల వల్ల అక్కడ దిగుబడి తగ్గింది..సరుకు దిగుమతి కూడా తక్కువగా వచ్చిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఉల్లి ఘాటెక్కింది.. వెల్లుల్లి వం టింటి లోపలికి రానని లొల్లి చేస్తుంది. టమాటా వండకుండానే కుతకుత మంటుంది. ఏ కూరగా యాలు కొనాలన్నా రూ.100 తక్కువ పలకడం లేదు. కిలో కొనే వారు పావు కిలోతోనే సరిపెట్టు కుంటున్నారు. రూ. 500తో మార్కెట్కు వెళ్లితే సంచి నిండడంలేదు. నిరుపేదలు కూరగాయలు కొనలేక పప్పుచారుతోనే సరిపెట్టు కుంటున్నారు .మండలంలోని కొండంపేట కుంభంపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రతి సంవ త్సరం సుమారు 20 ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేసేవారు.కోతలు బెడదతో కూరగాయల సాగు తగ్గించారు. మంథని,పెద్దపల్లి,గోదావరిఖని తదితర పట్టణాల నుంచి రోజూ కూరగాయలు వస్తుంటాయి. వర్షాల ప్రభావం వల్ల దిగుబడి లేక ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి తగ్గడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏదీ కొనలన్నా కిలో రూ. 100 తక్కువ పలకడంలేదు.వ్యాపారులు టమాటా, బెండకాయ, చిక్కుడు, గోరు చిక్కుడుతో పాటు ఆకు కూరలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి క్యాబేజీ, కాలీ ఫ్లవర్, ఉల్లిగడ్డ, వెల్లుల్లి, క్యారెట్, బీట్రూట్, బీర కాయ, టమాటా పట్టణ మార్కెట్ కు వస్తుంటాయి. వానాకాలం ప్రారంభలో వర్షాలు లేవు. ప్రస్తుతం విపరీతమైన వానలు కురుస్తుండటం వల్ల పంట దిగుబడి పడిపోయింది. రైతులు నష్టపోగా ప్రజలపై అధికభారమవుతుంది.కూరగాయలు కిలో రూ.100 తక్కువ పలకడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 240, అల్లం రూ.150 పలు కుతోంది. మొన్నటి వరకు అందుబాటు ధరలో ఉన్న ఉల్లి ప్రస్తుతం పెరిగింది. బిన్నీస్, బీరకాయ, క్యాప్సికం, చిక్కుడు తదితర కూరగాయలు కిలో రూ.80 తక్కువ పలకడంలేదు. టమాటా ధరలు దిగిరావడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో టమాటా కిలో రూ. 80 పలుకుతుంది. పచ్చి మిర్చి కిలో రూ. 120 వరకు పలుకుతుంది.


## పెరిగిన రిటైల్ ఇన్వెస్టర్లు- పొంతన లేని రాబడులు

- ఆర్థిక సర్వే 2024లో వెల్లడి




న్యూఢిల్లీ: అత్యంత వేగంగా పెరుగుతోన్న దేశీయ స్టాక్ మార్కెట్లపై కేంద్ర ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. మార్కెట్ల పెట్టుబడుల జూదంలో అధిక రాబడులు వస్తాయనే మితిమీరిన విశ్వాసం ఆందోళన కలిగించే అంశమని తెలిపింది. సోమవారం పార్లమెంట్లో ఆర్థిక సర్వే 2024ను ప్రవేశపెట్టారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రకాశవంతంగా కనిపిస్తున్నప్పటికీ కొన్ని రంగాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించడం అవసరం అని పేర్కొంది. 'స్టాక్ మార్కెట్లో రిటైల్ ఇన్వెస్టర్లలో భారీ పెరుగుదలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. వాస్తవ మార్కెట్ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా పొంతన లేని మరింత ఎక్కువ రాబడిని ఆశించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది.' అని ఆర్థిక సర్వే పేర్కొంది. ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 26.8 శాతం పెరిగింది. ఇంతక్రితం 2022-23లో 8.2 శాతం నష్టపోయింది. ప్రస్తుతం అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మార్కెట్లలో ఒకటిగా భారతీయ స్టాక్ మార్కెట్ ఉందని సర్వే పేర్కొంది. బిఎస్ఇలో ప్రస్తుతం 18.2 కోట్ల పైగా మంది రిజిస్టర్డ్ ఇన్వెస్టర్లు ఉన్నారు. గత ఏడాదిలో కొత్తగా 4.5 కోట్ల (33.4 శాతం మంది) వినియోగదారులు చేరారు. 2024లో ఇప్పటి వరకు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు 10 శాతం పెరిగాయి. మిడ్క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 25 శాతం చొప్పున ర్యాలీ చేశాయి.'మునుపెన్నడూ లేనివిధంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లలోకి వస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఓ) విభాగంలోని ఊహాజనిత కార్యకలాపాల్లోకి వస్తోంది. దీన్ని తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది.' అని ఈక్వినామిక్స్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, రీసెర్చ్ హెడ్ జి చొక్కలింగం అన్నారు. 'భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగానికి మద్దతు ఇవ్వాలి. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అవసరమైన మూలధనంలో అంతరాన్ని పూరించాల్సిన అవసరం ఉంది. బ్యాంకింగ్, బీమా, క్యాపిటల్ మార్కెట్లలో పనిచేసే సంస్థలు వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సరసమైన అమ్మకాలు, పారదర్శకత, విశ్వసనీయత, నాణ్యత సేవలను మెరుగుపరచాలి.' అని ఆర్థిక సర్వే పేర్కొంది.

## యూపీ, ఉత్తరాఖండ్ విద్వేష ఉత్తర్వులపై సుప్రీంకోర్టు నిషేధం



- స్వాగతించిన సీపీఐ(ఎం)న్యూఢిల్లీ: కన్వర్ యాత్ర నేపథ్యంగా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు జారీ చేసిన విద్వేష ఉత్తర్వులను సుప్రీంకోర్టు సోమవారం నిషేధించింది. కన్వర్యాత్ర మార్గంలో ఆహార పదార్థాల దుకాణదారులు, ఉద్యోగులు తమ పేర్లు, ఇతర గుర్తింపు వివరాలు ప్రముఖంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఉత్తర్వులను సోమవారం రద్దు చేసిన జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ ఎస్విఎన్ భటీల సుప్రీంకోర్టు ధర్మాసనం కన్వర్ యాత్ర సాగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ఇలాంటి విద్వేష ఉత్తర్వులను అమలు చేస్తే సుమోటోగా విచారణ చేస్తామని స్పష్టం చేసింది. కన్వర్ యాత్ర సాగే స్టాళ్ళ, వ్యాపారులు, కూరగాయలు అమ్మేవారు, దాబా యజమానులు, తదితరులకు తాము విక్రయించే ఆహారాన్ని ప్రదర్శించే స్వేచ్ఛ ఉందని, అయితే వాటి యాజమానులు, ఉద్యోగులను వారి పేర్లు, కులం, మతపరమైన గుర్తింపు వంటి విషయాలను ప్రదర్శించాలని పోలీసులు బలవంతం చేయకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. కన్వర్ యాత్రికులకు పరిశుభ్రత, ఆహార ప్రాధాన్యతలకు అనుగుణంగా శాఖాహార ఆహారాన్ని అందించడానికి అధికారులకు అనుమతి ఉందని, అయితే చట్టం యొక్క మద్దతు లేకుండా స్వేచ్ఛను అణగద్రొక్కే ఉత్తర్వుల ద్వారా మున్సిపల్ అధికారుల అధికారాన్ని పోలీసులు లాక్కోలేరని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రభావం చూపిస్తున్నాయని, కాబట్టి, వెంటనే న్యాయపరమైన జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. గతవారంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ జారీ ఉత్తర్వులకు వ్యతిరేకంగా అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్, విద్యావేత్త అపూర్వనంద జా, కాలమిస్ట్ అకార్ పటేల్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, మరికొందరు వేరువేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఈ ఉత్తర్వులు దేశం యొక్క లౌకిక స్వభావాన్ని ప్రభావితం చేశాయని, రాజ్యాంగ పీఠకలో పొందుపర్చిన లౌకిక విలువలను ఉల్లంఘించాయని, సమానత్వం- గౌరవంగా జీవించే హక్కులను ఉల్లంఘించాయని పిటీషన్లు వాదించారు. అలాగే ఈ ఉత్తర్వులు కన్వర్ యాత్ర మార్గంలో దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులను బలవంతంగా తొలగించడానికి దారితీసాయని తెలిపారు. జీవనోపాధి, వ్యాపారం, వర్తకం ద్వారా సంపాదించుకునే ప్రాథమిక హక్కును ఈ ఉత్తర్వులను ఉల్లంగించిందని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్తర్వులు 'అస్పృశ్యత'ను చట్టబద్ధం చేశాయని సీనియర్ న్యాయవాది హుజీఫా అహ్మదీ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీ చేసిన విద్వేష ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిషేధించడాన్ని సీపీఐ(ఎం) ఘనంగా స్వాగతించింది. కన్వర్ యాత్ర మార్గంలో దుకాణదారులంతా తమ పేర్లు ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీ చేసిన మతపరమైన, విభజన సృష్టించే మనువాదీ ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిషేధించడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ(ఎం) ఒక ప్రకటనలో తెలిపింది. ఆహార పదార్థాల పేర్లు ప్రదర్శించాలని కానీ, యజమానుల పేర్లు కాదని సీపీఐ(ఎం) పేర్కొంది.

## ఐటీ సెక్టార్లో 14 గంటల పని దినం



కర్నాటక ప్రభుత్వ ప్రతిపాదనను ఖండించిన సీఐటీయూన్యూఢిల్లీ: ఐటీ, ఐటిఇఎస్, బీపీఓ సెక్టార్లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచడానికి కర్ణాటక ప్రభుత్వ ప్రతిపాదనను సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. వ్యక్తిగత జీవితం గడిపే ప్రాథమిక హక్కుపై దాడిగా దీనిని విమర్శించింది. ఇటువంటి చర్య ప్రస్తుతం కంపెనీల్లో ఉన్న మూడు షిఫ్టులకు బదులుగా రోజుకు రెండు షిఫ్టులకు వెళ్లడానికి వీలు కల్పిస్తుందని, ప్రస్తుతం ఉన్న శ్రామిక శక్తిలో మూడింట ఒక వంతు మంది వారి ఉపాధి నుంచి తొలగించబడతారని సీఐటీయూ పేర్కొంది. ఐటి, ఐటిఇఎస్, బిపిఒ సెక్టార్లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచేవిధంగా కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1961కు సవరణకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది రాష్ట్రంలోని కార్మిక వర్గంపై కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న మూడో దాడిగా సీఐటీయూ తెలిపింది. మొదటిది 2023 ఆగస్టులో ఫ్యాక్టరీల చట్టానికి చేసిన సవరణలను అమల్లోకి తీసుకునిరావడం. దీని ద్వారా పనిగంటలను పెంచడం, రాత్రి షిప్టులకు మహిళా కార్మికులను అనుమతించడం. వీటిని కార్మికులు, కార్మిక సంఘాలు విజయవంతంగా తిప్పికొట్టాయని తెలిపింది. రెండోదాడిగా ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ స్టాండింగ్ ఆర్డర్స్ యాక్ట్ నుంచి ఐటి, ఐటిఇఎస్ పరిశ్రమల మినహాయింపును మరో 5 ఏళు పొడిగించడం. ఇక మూడోది తాజాగా ఐటి, ఐటిఇఎస్, బిపిఒ సెక్టార్లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచడానికి చట్ట సవరణల కోసం ప్రతిపాదన. ఇది వారానికి 72 గంటలు పనిచేయాలనే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కోరికకు అనుగుణంగా ఉందని సీఐటీయూ విమర్శించింది. యజమానులను సంతోషపెట్టడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు అనుగుణంగానే ఇదంతా జరుగుతోందని సీఐటీయూ విమర్శించింది. ఇటువంటి సవరణ ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఇలాంటి క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఐటి, ఐటిఇఎస్ ఉద్యోగులకు సంఘీభావంగా నిలవాలని కార్మికులకు ఈ సందర్భంగా సీఐటీయూ పిలుపునిచ్చింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com